Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
15-2-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 93

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## అమెరికా, భారత్ ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతం

ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు

అమెరికా శాంతి చర్చలకు భారత్ మద్దతు

అక్రమ వలసదారుల సమస్య అన్ని దేశాలది

ట్రంప్‌తో భేటీ సందర్భంగా ప్రధాని మోడీ

**వాషింగ్టన్, (క్రైమ్ మిర్రర్):** అమెరికాలో వైట్‌హౌస్‌లో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కీలకమైన సమావేశం జరిగింది. ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ప్రధాని మోదీతో ఆయన మొదటిసారి సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలను పెంచడం, సుంకాల సవరణ, భవిష్యత్తులో

## ప్రధాని మోడీ అసలు బిసియే కాదు

కులగణన సర్వేపై బిజెపి, బిఆర్ఎస్‌ల తప్పుడు ప్రచారం

జనగణను తప్పించుకునేందుకే బిజెపి విమర్శలు

రాహుల్ గాంధీ మాట శిరోధార్యంగా రాష్ట్రంలో కులగణన

గాంధీభవన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిఎం రేవంత్ వ్యాఖ్యలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్‌వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు.



## అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

పదేళ్ల బిఆర్ఎస్, యేడాది కాంగ్రెస్‌తో ఒరిగిందేమీ లేదు

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణకు మేలు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలన్న కిషన్ రెడ్డి

**సంగారెడ్డి,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని

- మిగతా 2వ పేజీలో



## స్వచ్ఛాంధ్ర మిషన్‌లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

పని ప్రాంతాల్లో పరిశుభ్రతను ఒక బాధ్యతగా తీసుకోవాలి

స్వచ్ఛాంధ్ర అనేది మనందరి కార్యక్రమం

పిసిబి గాలి నాణ్యతను పరిశీలించాలి...

నెట్ జీరో కార్యక్రమాలు అమలు చేయాలి

14 ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాలకు ర్యాంకులు

.. మొదటి స్థానంలో ఎన్టీఆర్.... చివరి స్థానంలో అల్లూరి జిల్లా

స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**అమరావతి (క్రైమ్ మిర్రర్):** స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాముల కావాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. లక్ష్యాలు పెట్టుకోవడమే కాదని... వాటిని ఖచ్చితంగా చేరుకునేలా ప్రణాళికలు అమలు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో పరిశుభ్రత పెంచేందుకు... అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు అమలు చేస్తున్న కార్యచరణపై సీఎం సమీక్ష చేశారు. ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. ప్రతి నెల ఒక థీమ్ తీసుకుని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జనవరి నెలలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ట్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకోగా... ఈ నెలలో సోర్స్ రీ సోర్స్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకున్నారు. మన మూలాలు - మన బలాలు తెలుసుకునేలా, రాష్ట్రంలోని వనరులను ఎలా సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలి అనే దానిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు.



## ప్రజల రవాణాపర సమస్యలకు పరిష్కారం చూపాలి

రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కల్పించాలి

నూతనంగా నియమితులైన ఆర్‌టిఏ సభ్యులకు మంత్రి పొన్నం సూచన

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నూతనంగా నియమితులైన ఆర్‌టిఏ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు.



## రాష్ట్ర కాంగ్రెస్ కొత్త ఇన్‌చార్జ్‌గా మీనాక్షి నటరాజన్

తెలంగాణ బాధ్యతల నుంచి దీపాదాస్ మున్షీ తొలగింపు

2లో



## కొత్త సీఈసీగా జ్ఞానేశ్ కుమార్?

2లో

## గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

దంపుయార్డుతో కాలుష్యాన్ని నెత్తిన వేయకండి

గుమ్మడిదలలో నిరసనకు హరీష్ రావు సంఘీభావం



### అప్పులు లేనిదే కదలలేని

# స్థితిలో ప్రభుత్వం

స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజుల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడెరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాం లోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ల్గ÷తులకు గిట్టుబాటు ధర కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. 'కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్టం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా' అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. రాబోవు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే వస్తుందన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు.

## ప్రజల రవాణాపర సమస్యలకు పరిష్కారం చూపాలి

ఇప్పటి వరకు 24 మందికి సభ్యులుగా అధికారిక నియామక పత్రాలు వచ్చాయని, మిగిలిన వారికి కూడా త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. జిల్లాల్లో స్థానిక నాయకత్వం సలహా సూచనల మేరకు నేరుగా మీ వద్దకే నియామక పత్రాలు వచ్చాయని సభ్యులతో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్తగా నియామకైమైన ఆర్టిఏ సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని అభివృద్ధిని ప్రజల సౌకర్యార్థం రవాణా సేవల్లో వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రవాణా శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాలు తదితర అంశాలను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ వివరించారు. రవాణా శాఖ విధులు మోటారు వాహనాల చట్టం రిజిస్ట్రేషన్ ,పన్ను వసూలు , లైసెన్స్ ,ఫిట్నెస్ , తనిఖీలు ,రోడ్ సేఫ్టీ ,పొల్యూషన్ కంట్రోల్ , మీ సేవా యాప్ ,ఆర్టీఏ ఎం వాలెట్ , నవంబర్ 16 నుండి అమలు చేస్తున్న ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ ,వెహికిల్ స్క్రాప్ పాలసీ గా మార్పు ,ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్ , వాహనాల ట్రాకింగ్ పరికరాలు , ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ , తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటిసారి రవాణా శాఖకు లోగో ఏర్పాటు ,రోడ్డు భద్రత రవాణా శాఖ మొదటి ప్రాధానత్య తదితర అంశాలను ఖిం నాన్ అఫిసియో సభ్యులకు వివరించారు. గతంలో రోడ్ సేఫ్టీ వీక్ ఉండేదని దానిని నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రత మాసొత్సవాలులో భాగంగా నెల రోజుల పాటు ప్రతి జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారి యూనిసెఫ్ సహకారంతో నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో గవర్నర్ చేతుల మీదుగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు. రోడ్డు సేఫ్టీ మీద మీ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.÷ుల్లాలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ,రవాణా శాఖ అధికారి సభ్య కార్యదర్శి గా ఖిం మెంబెర్స్ సభ్యులుగా ఉంటారని తెలిపారు.

## రాష్ట్ర కాంగ్రెస్ కొత్త ఇన్‌చార్జ్‌గా మీనాక్షి నటరాజన్

న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌ను మారుస్తూ ఏఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. దీపాదాస్ మున్షీని తప్పించి, ఆమె స్థానంలో మీనాక్షి నటరాజన్(%వీవవఖుఎంప్త్రఖ చీఘ్ఖుతీఖుయిఖఅ%)కు బాధ్యతలను కట్టబెట్టింది. ఈ మేరకు ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధానకార్యదర్శి కేసీ వేణుగోపాల్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఇక పార్టీ సీనియర్ నేత కొప్పుల రాజుకు జార?ండ్ వ్యవహారాల ఇన్‌చార్జ్ బాధ్యతలు కట్టబెట్టారు. వీరితోపాటే మరో ఏడుగురు సీనియర్ నేతలను వివిధ రాష్ట్రాలకు ఇన్‌చార్జ్‌లుగా నియమించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్దిరోజులకే ఇన్ చార్జ్‌గా ఉన్న మాణిక్‌రావ్ థాక్రేను గోవాకు పంపిన ఏఐసీసీ, కేరళ బాధ్యతలను పర్యవేక్షిస్తున్న దీపాదాస్ మున్షీకి రాష్ట్ర బాధ్యతలను అదనంగా కట్టబెట్టింది.

## కొత్త సీఈసీగా జ్ఞానేశ్ కుమార్?

ఢిల్లీ: భారత ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఫిబ్రవరి 18న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో కొత్త ఎన్నికల కమిషనర్ ఎవరనే దానిపై ఆసక్తి నెలకొంది. కాగా, నూతన సీఈసీని ఎన్నుకునేందుకు ఫిబ్రవరి 17న ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ భేటీ కానుంది. ఈ కమిటీలో ప్రధాని మోదీ, కేంద్ర న్యాయ మంత్రి అర్జున్ రామ్ మేఘల్, ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ సభ్యులు కొత్త సీఈసీని ఎంపిక చేయనున్నారు. నూతన సీఈసీగా జ్ఞానేశ్ కుమార్‌ను ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జ్ఞానేశ్ కుమార్.. కేరళ కేడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. కాగా, మంగళవారం రిటైర్డ్ కానున్న రాజీవ్ కుమార్ సీఈసీగా మే 15, 2022న బాధ్యతలు స్వీకరించారు.

# గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): గుమ్మడిదలను మరో లగచర్ల చేయవద్దని మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు. ఇక్కడ డంప్‌యార్డు ఏర్పాటును ఉపసహంరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీరుపై హరీష్ రావు మండిపడ్డారు. జీహెచ్ఎంసీ డంప్‌యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ శుక్రవారం గుమ్మడిదలలో గత కొన్ని రోజులుగా స్థానికులు చేస్తున్న ఆందోళనకు మాజీ మంత్రి మద్దతు తెలుపుతూ.. సంఘీభావంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంపింగ్ యార్డు తెచ్చి మా నెత్తిన వేయకండి అంటే మొండిగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. పర్యావరణం దెబ్బతింటదని, నర్సాపుర్ చెరువు కలుషితం అవుతుందని.. ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయనే వద్దు అంటే పట్టించుకోవడం లేదన్నారు. ఇక్కడి ప్రజల కోరిక మేరకు గతంలోనే ఈ పనులను ఆపామని చెప్పుకొచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా వెళ్తోందన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్జగ్గ÷న్సీ లెక్క చేస్తున్నారని విమర్శించారు. వందల మందిని ఎత్తుకొని పోయి పోలీసు స్టేషన్లలో పెడుతున్నారని.. రాత్రికి రాత్రి పనులు చేసి డంపింగ్ యార్డు ఏర్పాటు చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి దుర్మార్గంగా ప్రవర్తించడం సరికాదన్నారు. గుమ్మడిదల రైతులు అందరికీ ఆదర్శమని.. బంగారం వంటి పంటలు పండిస్తారని తెలిపారు. తక్షణమే డంపు యార్డు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి వచ్చాక లగచర్ల భూములు గుంజుకున్నారని..న్యాల్కల్‌లో పచ్చటి పొలాలు గుంజుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గుమ్మడిదలను మరో లగచర్ల చేయకండని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అన్నారని.. ఇందిరమ్మ కాలం నాటి ఎమ్జగ్గ÷న్సీని తలపిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఊళ్లలో మంది ఎంత మంది ఉంటే అంత మంది పోలీసులను పెట్టారని.. ఓట్లేసిన పాపానికి ప్రజలను మోసం చేశారంటూ మండిపడ్డారు. రుణమాఫీ, రైతు బంధు, మహాలక్ష్మి, ఇలా అన్నీ మోసమే అని అన్నారు.



గుమ్మడిదల రైతుల కోరిక మేరకు డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పకుండా అసెంబ్లీ వేదికగా గుమ్మడిదల ప్రజల తరపున పోరాటం చేస్తామని... ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తామన్నారు. ఎయిర్ ఫోర్స్ వాళ్లు కూడా ఇక్కడ డంపింగ్ యార్డు ఏర్పాటు చేయొద్దని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని.. అయినా పట్టించుకోవడం లేదన్నారు. టిప్పర్లు, పోలీసులను వెనక్కి తీసుకోవాలని.. ఏర్పాటు నిర్ణయం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కళ్లు తెరవకుంటే తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు. చేతిలో అధికారం ఉందని బలవంతంగా పని చేయవద్దన్నారు. రెండు సార్లు హైకోర్టు చెప్పినా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. హైకోర్టు ఆదేశాల మేరకు పనులు ఆపాలని, సంగారెడ్డి జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌లను హెచ్చరిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

# ప్రధాని మోడీ అసలు బిసియే కాదు

(మొదటి పేజీ తరువాయి)

ఇకపోతే నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా.. ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమక్షశిణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది నా నిబద్ధత. కులగణన.. నా కోసం, నా పదవి కోసం చేయలేదు. త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చాం అని స్పష్టం చేశారు. మా నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్వేగంగా అన్నారు.కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గుర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదు. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి.. ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పొచ్చన్నారు. కులగణన సర్వే రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన చెయ్యాలి. అప్పుడు కేంద్ర లెక్కలు, మా ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లను బహిష్కరణ చెయ్యాలి.. బహిష్కరణ కోసం మీ సమక్షంలో తీర్మానం చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని బీఆర్ఎస్ చెప్పే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం కుల గణన విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోడీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అని బీజేపీ వాళ్లు అంటున్నారని ఫైర్ అయ్యారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతోందన్నారు.

# అమెరికా, భారత్ ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతం

భారత్–అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు సాగాయి. ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత్ ఎప్పటికీ శాంతి వైపే ఉంటుందని, శాంతి కోసం చేసే చర్యలకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. జాతీయ ప్రయోజనాలు, శాంతి కోసం చేసే ప్రయత్నాల విషయంలో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ క్రమంలో భారత్–అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా సుసంపన్న ప్రజాస్వామ్య దేశాలుగా నిలవాలని, మానవాళి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తే, అది ప్రపంచానికి మంచి మార్గదర్శకత్వం అవుతుందని మోదీ అన్నారు. ఎలాన్ మస్క్‌తో మోదీ బేటీ. స్పేస్, టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో భారత్ చేసే సంస్కరణలు, గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్ వైపుగా చేయగలిగే ప్రయత్నాల గురించి ఎలాన్ మస్క్‌తో చర్చించానని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ అక్రమ వలసదారులపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ వలసదారులకు దేశంలో ఉండే హక్కు రాదు. ఇది అంతర్జాతీయ సమస్య. ఏ దేశం అయినా తమ హోదాను పాటించాల్సి ఉంటుందని తెలిపారు. అమెరికాలో భారత రాయబార కార్యాలయాలను మరింత విస్తరించడానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. మరిన్ని భారత రాయబార కార్యాలయాల విషయంలో లాస్‌ఏంజెల్స్, బోస్టన్ నగరాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధాని ప్రకటించారు. కాగా ప్రధాని మోదీతో పాటు ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొన్నారు. అమెరికా పర్యటనకు విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆత్మీయ ఆతిథ్యమిచ్చారు. అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఈసందర్భంగా భారత ప్రధానికి ట్రంప్ ప్రత్యేక బహుమతి అందజేశారు. తాను స్వయంగా రాసిన 'అవర్ జర్నీ టుగెదర్' అనే పుస్తకాన్ని కానుకగా ఇచ్చారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న కీలక సందర్భాలు, ప్రధాన ఈవెంట్లతో కూడిన ఫొటోబుక్ ఇది. ఇందులో ప్రధాని మోదీ 2019 నాటి అమెరికా పర్యటనలో నిర్వహించిన 'హౌడీ మోదీ', ఆ తర్వాత 2020లో ట్రంప్ భారత్‌కు విచ్చేసినప్పుడు ఏర్పాటుచేసిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు కూడా ఉన్నాయి. ఈ పుస్తకంపై 'మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, యూ ఆర్ గ్రేట్' అని రాసి ట్రంప్ సంతకం చేశారు. అనంతరం పుస్తకంలోని పేజీలను తిప్పుతూ వీరిద్దరూ ఉన్న ఫొటోలను మోదీకి ఆయన చూపించారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ.. 'భారత ప్రధానికి ఆతిథ్యం ఇవ్వడం చాలా గౌరవంగా భావిస్తున్నా. చాలాకాలం నుంచి ఆయన నాకు గొప్ప స్నేహితుడు. మా మధ్య మంచి అనుబంధం ఉంది' అని కొనియాడారు. అటు మోదీ కూడా ఆయనపై ప్రశంసలు కురిపించారు. 'అమెరికా అధ్యక్షుడి నుంచి నేను నేర్చుకున్నది ఏంటంటే.. ఆయన దేశ ప్రయోజనాలకు అత్యున్నత ప్రాధాన్యమిస్తారు. ఇది అభినందించదగ్గ విషయం. ఆయన లాగే నేను కూడా భారత ప్రయోజనాలకే అధిక ప్రాముఖ్యతనిస్తా' అని భారత ప్రధాని తెలిపారు. ట్రంప్‌తో భేటీ సందర్భంగా మోదీ పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. అనంతరం వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఇరు దేశాల పరస్పర వాణిజ్య, రక్షణబంధం బలోపేతానికి కట్టుబడి ఉన్నట్లు దేశాధినేతలు తెలిపారు. అమెరికా పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ భారత్‌కు తిరుగుపయనమయ్యారు.భారత ప్రధాని మోదీని అద్భుతమైన నాయకత్వం ఉన్న వ్యక్తిగా ట్రంప్ అభివర్ణించారు. ఈ క్రమంలో భారత్‌కు మోదీ లాంటి నాయకుడు ఉండటం గర్వ కారణమని తెలిపారు. చాలా ఏళ్లుగా మోదీ తనకు గొప్ప స్నేహితుడన్న ట్రంప్.. ఆయనను కలవడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. భారత్‌తో మా స్నేహబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుందన్నారు. త్వరలో భారత్‌తో ఒక భారీ వాణిజ్య ఒప్పందం జరగనుందని, భారత్, అమెరికా కలిసి పనిచేస్తే, ప్రపంచం ఒక గొప్ప శక్తిగా మారుతుందని వెల్లడించారు ట్రంప్. ఈ సందర్భంగా ట్రంప్ ఉక్రెయిన్–రష్యా యుద్ధం ముగించడానికి తన కృషి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తాను శాంతి కోసం పనిచేస్తున్నానని, గత పాలకుల కారణంగా అమెరికా పాలన గాడి తప్పిందన్నారు.

# స్వచ్ఛాంధ్ర మిషన్‌లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

- మిగతా 2వ పేజీలో

జీవన ప్రమాణాలు పెంచడం, పర్యాటకరంగానికి ప్రోత్సాహం, పెట్టుబడులు ఆకట్టుకోవడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం, నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సిఎం సూచించారు. సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగులు వేయడం, పారిశుధ్యానికి ప్రాధాన్యత, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, ఇంకా కేంద్రం నిర్దేశిరచే లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన మనుషులు, స్వచ్ఛమైన మనసులు, స్వచ్ఛమైన పరిసరాలు, స్వచ్ఛమైన ఇళ్లు, కాలనీలు, ఊళ్లు అని అంతా గుర్తించాలని సిఎం అన్నారు. ఇళ్లతో పాటు... బహిరంగ ప్రదేశాలను, స్కూళ్లు, కాలేజ్ లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రార్థనా మందిరాలు, పరిశ్రమలు కూడా పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం ప్రతి వ్యక్తి, ప్రతి ఉద్యోగి, ప్రతి సంస్థ, ప్రతి వ్యవస్థ పనిచేయాలన్నారు. ఇది ఏ ఒక్క శాఖకో... ఒక్క అధికారికో సంబంధించిన కార్యక్రమంగా చూడవద్దని... పరిశుభ్రత, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో పాఠశాల విద్యార్థి నుంచి నాయకుల వరకు బాధ్యత తీసుకోలని సిఎం పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఆ కార్యాలయంలో ఉండే ఉద్యోగులు అంతా కలిసి పరిశుభ్రత, ఆహ్లాదకర వాతారవణం ఉండేలా కృషి చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలను పరిశ్రుభ్రంగా ఉంచడంలో బాధ్యత లేకుండా వ్యవహరించాలని అన్నారు. రోడ్లపై చెత్త వేసి, చెట్లు నరికి వేసి, అంతా క్లీన్ గా ఉండాలి, పచ్చదనం ఉండాలి అని స్లోగన్స్ ఇస్తే కుదరదని అన్నారు. పౌరులు కూడా బాధ్యత వహిస్తే స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవచ్చని సీఎం సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా అంతా కృషి చేయాలి అన్నారు. గాలిలో నాణ్యతను పరిశీలించి సమస్య ఉన్న ప్రాంతాల్లో తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పెరుగుతున్న సమయంలోనే గుర్తించి ఇప్పటి నుంచే అక్కడ పరిష్కారం దిశగా పనిచేయాలని సూచించారు. ఈ విషయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వంటి శాఖల అధికారులు ఫోకస్ పెట్టాలని సూచించారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రలో భాగంగా పట్టణాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన కార్యక్రమాలపై అధికారులు ప్రోగ్రెస్ ను సీఎంకు వివరించారు. మొత్తం 14 ఇండికేటర్స్ లో పెట్టుకున్న లక్ష్యాలను ముఖ్యమంత్రి ముందు ఉంచారు.

# మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు ఊరట

## షరతులతో కూడిన బెయిల్ మంజూరు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది నాంపల్లి సెషన్స్ కోర్టు. లక్ష రూపాలతో పాటు రెండు పూచికత్తులు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. అలాగే ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేయవద్దని ఆదేశించింది. ఈ కేసులో ఇప్పటికే ఏఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీజీపీ రాధాకిషన్ రావు బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన ప్రణీత్ రావు దాదాపు 11 నెలల పాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్ మంజూరు చేయాల్సిందిగా నాంపల్లి కోర్టును ఆశ్రయించారు ఏ2 నిందితుడు ప్రణీత్‌రావు. ఈ పిటిషన్‌పై పలు మార్లు విచారణ జరిపిన న్యాయస్థానం ఎట్టకేలకు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈనెల 11న ప్రణీత్ రావు తరపున న్యాయవాది ఉమామహేశ్వరరావు 1వ అదనపు జిల్లా కోర్టులో వాదనలు పూర్తి చేశారు. అయితే ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి గైర్హాజరు కావడంతో పీపీ వాదనల కోసం విచారణను ఈరోజుకు వాయిదా వేస్తూ జడ్జీ రమాకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గత విచారణలో భాగంగా ఈ కేసులో అరెస్ట్ అయిన వారందరూ బెయిల్‌పై విడుదలయ్యారని.. ప్రణీత్ రావు ఒక్కరే జైలులో ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. ఇదే కేసులో ఉన్న భుజంగరావు, మాజీ డీసీపీ ప్రభాకర్ రావుకు జగన్ 31న మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందని చెప్పారు. అలాగే ఏఎస్పీ తిరుపతన్నకు కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి.. ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చారు.

# పెద్దగట్టు జాతరకు రంగం సిద్ధం

## భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

## 16 నుంచి 20 వరకు జాతర..ట్రాఫిక్ ఆంక్షలు

**సూర్యాపేట, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో రెండో అతిపెద్దదైన పెద్దగట్టు జాతరకు రంగం సిద్ధం అయ్యింది. ఈనెల 16 నుంచి 20 వరకు పెద్దగట్టు జాతర జరగనుంది. పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.సూర్యాపేట జిల్లా పెద్దగట్టులో లింగమంతులస్వామి జాతర పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ జాతరకు 20 లక్షల మందికిపైగా భక్తులు రానున్నారు. రూ.5 కోట్లతో రహదారుల మరమ్మతులు, గుట్టపై నుంచి వచ్చే మురుగునీరు వెళ్లేందుకు డ్రైనేజీల పనులు చేపట్టారు.. గుట్టపై చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. 21 శాఖల జిల్లా అధికారుల కోసం గుట్ట కింద పందిళ్లతో ప్రత్యేక గదులను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడికి వచ్చే ప్రముఖుల కోసం అతిథి గృహాన్ని సిద్ధం చేశారు. గుట్టపై ఎక్కడపడితే అక్కడ జంతుబలి చేయకుండా ప్రత్యేకంగా షెడ్డును నిర్మించారు. గుట్టపై జంతువుల రక్తాన్ని శుభ్రంచేసే యంత్రాన్ని సిద్ధం చేశారు. ప్రమాదకరంగా ఉన్న చెరువుకట్టకు కర్రలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. తలనీలాలు సమర్పించిన భక్తులు స్నానం చేసేందుకు గుట్ట కింద కోనేరుతోపాటు గుట్టపైన షవర్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న శాశ్వత మరుగుదొడ్లతోపాటు తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. ప్రధానంగా పారిశుధ్యం, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టారు. పెద్దగట్టు జాతర సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఈనెల16న జాతర ప్రారంభం కానుండగా 16,17,18 తేదీల్లో హైదరాబాద్ - విజయవాడ 65వ జాతీయ రహదారిపై నుంచి వెళ్లే వాహనాలను నార్కెట్ పల్లి మీదుగా దారి మళ్లించనున్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం పోలీసులు నాలుగు చోట్ల ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. వాహనాల పార్కింగ్‌కోసం మొత్తం 25 ఎకరాలు సేకరించి చదును చేస్తున్నారు. సూర్యాపేట మీదుగా పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తుల వాహనాలు హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంక్ నుంచి రామకోటి తండాకు వెళ్లే మార్గంలో పార్కింగ్ ఏర్పాటు చేశారు. గరిడేపల్లి, పెన్‌పహాడ్ నుంచి దురాజ్‌పల్లి నుంచి వచ్చే భక్తుల వాహనాలను పాత కలెక్టరేట్ కార్యాలయం వెనుక కేటాయించిన స్థలంలో పార్కింగ్ కు ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే వీఐపీ వాహనాలను పెద్దగట్టు తూర్పు మెట్లకు ఎదురుగా ఉన్న స్థలంలో పార్కింగ్‌కు ఏర్పాటు చేశారు.

# రెండేళ్లుగా ఫామ్‌హౌస్ నిత్యం కోడి పందేలు

## కేసును వేగంగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గత రెండు సంవత్సరాలుగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో నిత్యం కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రెండు సంవత్సరాల్లో ఈ పందాల ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. తాజాగా నిర్వహించిన కోడిపందాల సమాచారం తెలుసుకొని పోలీసులు దాడి చేశారు. పోలీసుల రాకతో అక్కడి నుంచి పలువురు జూదరులు పారి పోయారు. పారిపోయిన వారిలో పోచంపల్లి శ్రీనివాసరెడ్డి మేనల్లుడు జ్ఞానదేవ్ రెడ్డి ఉన్నట్లు సమాచారం. జ్ఞానదేవ్ రెడ్డితో పాటు మరి కొంతమంది ప్రముఖులు పారిపోయారు. సుమారు రూ.40 లక్షల నగదును వారు పారిపోతూ ఎత్తుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. జ్ఞానదేవరెడ్డితో పాటు మిగతా వారి కోసం పోలీసులు వెతుకుతున్నారు. కాగా, కోడిపందాల కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి మొయినాబాద్ పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. కోడి పందాలు జరిగిన ఫాంహౌస్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందినదిగా పోలీసులు నోటీసుల్లో తెలిపారు. మొయినాబాద్ తోల్కట్ట గ్రామం సర్వే నెంబర్ 165/లో ఈ ఫార్మ్ హౌస్ ఉందని పోలీసులు

# మతిస్తిమితం కోల్పోయిన కెటిఆర్

## అభివృద్ధిని చూసి ఓర్వేలక తరచూ విమర్శలు

## జూదాలకు నిలయంగా తెలంగాణను మార్చారు

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ విమర్శలు



**నిజామాబాద్,(క్రైమ్ మిర్రర్):** కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కేటీఆర్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేటీఆర్ కు దమ్ము, ధైర్యం ఉంటే సిరిసిల్లలో రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డిని రాజీనామా చేయాలనడం హాస్యాస్పదమన్నారు. సోషల్ మీడియా, పింక్ మీడియాను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఎవరేం చేసినా మళ్లీ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వం ఎలా నడస్తుందో చూస్తానని కెటిఆర్ అనడం సరైనది కాదు సూచించారు. ప్రభుత్వాన్ని ఎలా నడపాలో తమకు తెలుసన్నారు. 60 వేల కోట్లు ఉన్న అప్పులను 6 లక్షల కోట్లకు తీసుకెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర సమాజాన్ని మద్యానికి బానిసలుగా చేశారని చెప్పారు.తెలంగాణను క్యాసినో హబ్‌గా కెటిఆర్ మార్చారని ఆరోపించారు. ఆధునిక హంగులతో విదేశాల్లో ఆడే క్యాసినో, జూదాలు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఫాంహౌస్‌లో జరగడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. కెటిఆర్ బావమరిది ఇంట్లో ఓ పార్టీలో కొకైన్ పట్టుబడిందని ఆయన గుర్తు చేశారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌస్‌లో జరుగుతున్న అక్రమాలకు ముమ్మాటికీ బాధ్యుడు కెటిఆర్ అని ఆయన ఆరోపించారు. దొంగలకు లీజుకు ఇస్తే వాళ్ళు దొంగలే అవుతారన్నారు. ఇక పోలీసుల అండర్ కవర్ ఆపరేషన్‌లో భాగంగా పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌస్ గుట్టు బయట పడిందన్నారు. కెసిఆర్ కుటుంబంలో నలుగురు వాళ్ల కోసం మాత్రమే పోరాటం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. బిఆర్ఎస్ హయంలో ఇచ్చిన పర్మిషన్‌తో రెండేళ్ల నుంచి ఈ పందెలు జరుగుతున్నాయన్నారు. పది మంది ఎమ్మెల్యేలు ఎందుకో పార్టీ ఫిరాయించారో ఇప్పటికైనా అర్ధం చేసుకోవాలన్నారు. హీరో కావడానికి కెటిఆర్ జీరో పనులు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.

# మస్తాన్ సాయి విచారణలో విస్తుపోయే నిజాలు

## నేటితో ముగియనున్న ముస్తాన్ సాయి కస్టడీ.. డ్రగ్స్ సరఫరాపై పోలీసుల విస్తృత ఆరా



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు రెండో రోజు శుక్రవారం విచారించారు. నగ్న వీడియోల కేసులో మస్తాన్ సాయిపై లావణ్య ఫిర్యాదు మేరకు పోలీసులు మస్తాన్ సాయిపై సైబర్ నేరం, లైంగిక దాడి, బ్లాక్ మెయిలింగ్ కేసులు పెట్టారు. నగ్న వీడియోలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను లావణ్య నార్సింగి పోలీసులకు ఇచ్చింది. ఆ హార్డ్ డిస్క్‌లో 300లకు పైగా నగ్న వీడియోలు ఉన్నాయనీ లావణ్య పిర్యాదు చేసింది. ఈ క్రమంలో హార్డ్ డిస్క్, నగ్న వీడియోలపై మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు విచారించనున్నారు. మరో వైపు మస్తాన్ సాయి ఇంట్లో డ్రగ్స్ పార్టీలు జరిగిన నేపథ్యంలో ఆ డ్రగ్స్ ఎక్కడ నుండి వచ్చాయి.. ఎవరు సప్లై చేశారు.. తదితర అంశాలపై పోలీసులు ఫోకస్ పెట్టి దర్యాప్తు చేస్తున్నారు. కాగా శనివారంతో మస్తాన్ సాయి పోలీస్ కస్టడీ ముగియనుంది. కాగా మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు గురువారం కస్టడీకి తీసుకున్నారు. సైబర్ క్రైం, లైంగిక దాడి, బ్లాక్‌మెయిలింగ్ వంటి కేసులో మస్తాన్ సాయిని పోలీసులు ఈనెల 3న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు మస్తాన్ సాయికి చెందిన హార్డ్ డిస్క్‌ను ఓపెన్ చేసి, అందులో వివరాలు సేకరించనున్నారు. హార్డ్ డిస్క్‌లో ఏముంది. లావణ్య చెప్పినట్లు అశ్లీల రికార్డింగులు ఉన్నాయా.. మొత్తం ఎన్ని వీడియోలు ఉన్నాయి.. అన్న విషయంపై పోలీసులు ఆరా తీయనున్నారు. అయితే మస్తాన్ సాయి పోలీసులతో సానుకూలంగానే ఉన్నట్లు, అన్ని వివరాలను వెల్లడించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. విచారణ అనంతరం నివేదికను కోర్టుకు సమర్పిస్తామని నార్సింగ్ పోలీసులు తెలిపారు. పోలీసులు మస్తాన్ సాయిని కస్టడీలోకి తీసుకున్న తర్వాత లావణ్య కోకాపేట్‌లోని తన నివాసంలో కొంత మంది మీడియా ప్రతినిధులతో మీడియా సమావేశం నిర్వహించారు. పోలీసుల విచారణలో చాలా విషయాలు వెలుగు చూస్తాయన్నారు. ఆ తర్వాత ఆయా విషయాలపై తాను కోర్టుకు వెళ్లి తేల్చుకుంటానని చెప్పారు. రాజ్ తరుణ్ కుటుంబానికి ఆమె ఈ సందర్భంగా క్షమాపణ తెలిపారు. తాను ఇంకోసారి. మీడియా ముందుకు రానని. ఏ విషయమైనా కోర్టులో తేల్చుకుంటానని చెప్పారు. సెప్టెంబర్‌లో డీఐతో ఓ కేసు విషయం మాట్లాడాలని.. అయితే, ఈ డీఐ అంశంలో తన అనుమతిలేకుండా చాలామంది వీడియోలు, వాయిస్ రికార్డులు ప్రచారం చేస్తున్నారని ఆమె అన్నారు.



# పార్టీ మారిన వారు ఇప్పుడు బాధపడుతున్నారు

## తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరిన వారి పరిస్థితి దారుణంగా ఉందని, వారు ఎందుకు మారామని ఇప్పుడు బాధపడుతున్నారని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. అప్పటి పరిస్థితులను బట్టి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారారని చెప్పారు. ప్రస్తుతం బీఆర్ఎస్ కేడర్ చాలా హుషారుగా ఉందని చెప్పుకొచ్చారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. కులగణన సర్వే చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. కుట్ర పూరితంగా కులగణన సర్వే చేశారని ఆరోపించారు. హైదరాబాద్‌తో సహా.. గ్రామాల్లో కూడా సర్వే సక్రమంగా జరుగలేదని చెప్పుకొచ్చారు. 60లక్షల మంది ఎక్కడకు పోయారో రేవంత్ ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు.

# బిజెపిలో ఇమడలేక పోతున్నా

## సొంత పార్టీతోనే పోరాడాల్సిన ఆగత్యం

## అవసరం లేదని చెబితే పార్టీని వీడుతా

## గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బిజెపిలో ఇమడలేక పోతున్నానని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి రాజీనామా చేసేందుకు రెడీగా ఉన్నట్లు కూడా ప్రకటించారు. పార్టీలో వేధింపులు తట్టుకోలేక పోతున్నానని, అవసరం లేదని క్లారిటీ ఇస్తే ప్రాథమిక సభ్యత్వాన్నీ వదులు కునేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. గోల్కొండ,గోషామహల్ జిల్లా బీజేపీ అధ్యక్ష పదవిని తాను సూచించిన బీసీ నాయకుడికి కాకుండా ఎంఐఎం లీడర్ల వెంట తిరిగే వ్యక్తికి ఇచ్చారంటూ మండిపడ్డారు. '2014లో భారతీయ జనతా పార్టీలో నేను చేరినప్పటి నుంచి వేధింపులు భరిస్తున్నా.. ఇక నా వల్ల కావడం లేదు.. పార్టీకి నా అవసరం లేదు.. వెళ్లిపో అని అంటే ఇప్పటికిప్పుడే వెళ్లిపోవడానికి సిద్ధం.. గోల్కొండ జిల్లా అధ్యక్ష పదవి ఎస్సీ లేదా బీసీకి ఇవ్వాలని నేను సూచించాను.. కానీ, ఎంఐఎంతో సంబంధాలు కొనసాగించే వ్యక్తిని నియమించారు. ఇదేంటని పార్టీకి చెందిన కీలక నేతకు ఫోన్ చేసి అడిగితే ఆ విషయం తనకు తెలియదని సమాధానం చెప్పారు.. ఆ జవాబుతో నా వెనుక జరుగుతున్న కుట్ర కోణం బయట పడింది. నేను ఇప్పటి వరకు బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్‌లతోనే పోరాటం చేస్తూ వచ్చాను. కానీ, సొంత పార్టీలోనూ యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఎదుర్కోవడం దురదృష్టకరం.. జిల్లా అధ్యక్ష పదవి అనేది పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ సూచించిన వ్యక్తికి ఇవ్వడం ప్రతిచోటా జరుగుతుంది. కానీ, ఇక్కడ నా సూచన ఎందుకు పక్కన పెట్టాల్సి వచ్చింది. దీనిపై సంజాయిషీ ఇవ్వాలి. వెంటనే అధ్యక్షుడిని మార్చాలి. జీవితంలో నేను ధర్మ ప్రచారం, ధర్మ యుద్ధం నేర్చుకున్నా. ప్రస్తుతం పార్టీలో కొందరిలా బ్రోకరిజం నేను నేర్చుకోలేదు. వాళ్ల కారణంగా ఈ రోజు పార్టీ వెనుకబడింది. రాష్ట్రంలో ఎప్పుడో బీజేపీ ప్రభుత్వం రావాలి. కానీ ఇలాంటి రిటైరైన వ్యక్తులు ఉంటే బీజేపీ ఎప్పటికీ అధికారంలోకి రాదు' అంటూ వ్యాఖ్యానించారు. రాజాసింగ్ కామెంట్స్ బీజేపీలో హాట్ టాపిక్ గా మారాయి. బీజేపీ ఇటీవలే 19 జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా మరో నాలుగు జిల్లాలకు ప్రెసిడెంట్లను ప్రకటించింది. గోల్కొండ గోషామహల్ జిల్లా అధ్యక్షుడిగా ఉమా మహేంద్ర, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా సీ గోదావరి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఊటుకూరు అశోక్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా వల్లభు వెంకటేశ్వర్లు పేర్లను కేటాయించింది. గోల్కొండ జిల్లా అధ్యక్షుడిగా ఉమామహేంద్రను నియమించడంపై రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అధ్యక్షుడిని మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

# కోళ్ల దుఖాణాల్లో ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

## తనిఖీల్లో నాణ్యతలేని చికెన్ గుర్తింపు.. 500 క్వింటాళ్లకు పైగా కుళ్లిన చికెన్ సీజ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాపిస్తోండటంతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయింది. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. నాణ్యతగా లేని చికెన్ అమ్మకాలు చేస్తున్న వ్యాపారులపై కొరడా ఝుళిపించారు.. పలుమార్లు హెచ్చరించినప్పటికీ వ్యాపారుల ధోరణి మారకపోవడంతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. రసూల్‌పురలోని అన్నానగర్‌లో చికెన్ షాపుల్లో అధికారులు సోదాలు చేశారు. ఈ తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పలు చికెన్ షాపుల్లో కుళ్లిన చికెన్ భారీగా బయటపడింది. సుమారుగా 500 క్వింటాలకు పైగా కుళ్లిన చికెన్‌ను అధికారులు సీజ్ చేశారు. కుళ్లిన చికెన్ భారీగా బయటపడటం చూసి షాకుకు గురయ్యారు. ఇది వివిధ సెంటర్లకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కనుక్కోన్నారు. వైన్ షాపులు, బార్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు తక్కువ ధరలకు అమ్ముతున్నట్లు అధికారులు గుర్తించారు. మూడు నెలల పాటు కెమికల్స్ కలిపి కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉంచుతున్నట్లు వెల్లడించారు. చికెన్ పాడవకుండా ప్రమాదకరమైన ఫార్మలిన్ కలుపుతున్నట్లు నిర్ధారించారు. బర్డ్ ఫ్లూ వైరస్ కంటే ప్రమాదకరమైన కెమికల్స్ కలుస్తున్నాయంటూ అధికారులు గుర్తించారు. గతంలో ఇదే షాపుల్లో భారీగా కుళ్లిన చికెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టికున్నారు. చికెన్ షాపుల లైసెన్సు రద్దు చేశారు. వ్యాపారులపై ఫుడ్ సేఫ్టీ అధికారులు కేసు నమోదు చేశారు. కుళ్లిన చికెన్ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు. బర్డ్ ఫ్లూ వైరస్ సహజంగా జంతువులు, పక్షుల నుంచి మనుషులకు సోకుతుంది. అధికంగా కోళ్ల నుంచి వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయి బర్డ్ ఫ్లూ బారినపడ్డ జంతువులు, పక్షులకు దగ్గరగా ఎక్కువసేపు ఉన్నా కూడా బర్డ్ ఫ్లూ వస్తుంది. ఈ వ్యాధి సోకిన కోళ్లను తిన్నా మనుషులకు వ్యాపించే అవకాశాలున్నాయి. చికెన్‌ను బాగా శుభ్రం చేసి ఉడికించడం ద్వారా అందులోని వైరస్ చనిపోతుంది. ఉడికీ ఉడకని చికెన్ తినడం వల్ల ఇది మనుషులకు వ్యాపించే ప్రమాదం ఉంది. అందుకే ప్రస్తుతం బర్డ్ ఫ్లూ వ్యాప్తి ఎక్కువగా ఉండటంతో చికెన్ తినకపోవడమే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

# ఎడిటోరియల్



## ఎడిటోరియల్

స్థానిక ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ అందరిదీ బిసిల దారిగా మారింది. బిసిలపై గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రేమను ఒలకబోస్తున్నారు. 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బిసి బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందులో అన్ని పార్టీలది బిసి దారి కావడం గుర్తించాలి. దీంతో రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. అన్ని పార్టీలు ప్రధానంగా బీసీ, వర్గీకరణ అంశాలపై దృష్టి పెడుతున్నాయి. రాష్ట్రమంతా కులగణన చుట్టే రాజకీయాలు తిరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే తప్పులతడకగా మారిందని బిజెపి, బిఆర్ఎస్‌లు విమర్శిస్తున్నాయి. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారు. ఆయన మొత్తం బిసి గళాన్ని ఎత్తుకున్నారు. బీసీ నేతలు ఆర్. కృష్ణయ్య.. ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తీన్మార్ మల్లన్న కూడా బీసీ జపం చేస్తున్నారు. బీసీ ఓటర్లను ఆకర్షించడమే లక్ష్యంగా ఎత్తుగడలు వేస్తున్నారు. బీసీల విషయంలో వీరిని ఆయా పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకు నడిపిస్తున్నాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తున్నది. ఎమ్మెల్సీ కవిత బిసి నినాదంతో రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నారు. బిసిలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని ఎలుగెత్తుతున్నారు. అందుకే స్థానిక ఎన్నికల్లో 'బీసీ' అంశమే ప్రధాన ఎజెండాగా ముందుకెళ్లేందుకు పార్టీలన్నీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. బీసీల అంశాన్ని కాంగ్రెస్ తనకు

## స్థానిక ఎన్నికలే లక్ష్యంగా రాజకీయాలు

అనుకూలంగా మలుచుకుంటే .. బీఆర్ఎస్ మాత్రం అదే అస్త్రాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రయోగి స్తున్నది. కుల గణన ప్రక్రియ కాంగ్రెస్‌కు ప్రతికూలంగా చేసేందుకు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నది. కులగణన అంశంపై బీజేపీ పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నది. పార్టీ బలోపేతంతోపాటు రాష్ట్రంలో తమ పార్టీ పాగా వేసేలా వ్యూహాత్మక ఎత్తుగడ వేస్తున్నది. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే సీఎం చేస్తానని ఇప్పటికే ప్రకటించగా.. ఇక రాష్ట్ర అధ్యక్ష పదవిని సైతం బీసీకే ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తున్నది. గతంలో బీజేపీ స్టేట్ చీఫ్ గా బీసీ సామాజిక వర్గానికి చెందిన బండి సంజయ్ని÷– నియమించిన విషయాన్ని గుర్తు చేస్తున్నది. త్వరలో ప్రకటించబోయే స్టేట్ చీఫ్ కూడా బీసీ వ్యక్తే అనే సంకేతాలు ఇచ్చింది. కుల గణనపై చర్చలో భాగంగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కూడా బీసీ జనాభాను తక్కువ చేసి చూపించిందని ఆరోపించారు. దీంతో బీసీల నుంచి మద్దతు లభిస్తుందని ఆ పార్టీ భావిస్తున్నది. పార్టీ లైన్‌కు భిన్నంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ అంశాన్ని ఎత్తుకున్నారు. ఏడాది క్రితమే యునైటెడ్ పూలే ఫ్రంట్ ఏర్పాటు చేసి బీసీ సంఘాలను ఏకం చేసే ప్రయత్నం చేశారు. తరచూ వారితో సమావేశమవుతూ కాంగ్రెస్ 42శాతం హామీపై ఒత్తిడి తేవాలని దిశానిర్దేశర చేశారు. బీసీ సంఘాలతో పలుమార్లు భేటీ అయ్యారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సైతం ప్రభుత్వం వెల్లడించిన కుల గణన గణాంకాలను తప్పుల తడక అని విమర్శించారు. ఇటీవల హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో బీసీలతో కలిసి భారీ బహిరంగ సభ కూడా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కులగణన సర్వే వివరాలు వెల్లడించడంతో రానున్న స్థానిక ఎన్నికల్లో ఈ అంశం ప్రధానాస్త్రంగా మారింది. దేశంలో ఏ రాష్ట్రం కూడా కులగణన చేయలేదని, ఇచ్చిన మాటప్రకారం తాము చేసి చూపించామని ప్రజల్లోకి వెళ్లేందుకు కాంగ్రెస్ పక్కా ప్రణాళికతో సిద్ధమవుతున్నది. సర్వేలో పాల్గొనని వారి కోసం 28 వరకు మరో అవకాశం ఇచ్చామని, దీనిని ఉపయోగించుకోవాలని బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ అంటున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం సర్వే చేసిందని చెబుతున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ.. కులగణన సర్వే తీరుపై విమర్శలు చేస్తున్నది. కులగణన సర్వే సరిగా చేయలేదని, బీసీ జనాభా లెక్కలు తప్పుల తడకగా ఉన్నాయని ప్రభుత్వాన్ని ఎండగడుతున్నది. ఇది బీసీ వ్యతిరేక సర్కార్ అంటూ ప్రజల్లోకి వెళ్లేందుకు బీసీ నేతలను సమాయత్తం చేస్తున్నది. కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న బీజేపీ.. తెలంగాణలో గ్రామస్థాయి లోకి వెళ్లేందుకు బీసీ అంశాన్ని బ్రహ్మాస్త్రంగా వాడుకోవాలని చూస్తున్నది. భవిష్యత్తులో తమ పార్టీ గెలిస్తే బీసీ అభ్యర్థే ముఖ్యమంత్రి అని ఇప్పటికే ప్రకటించింది. అంతేకాకుండా, బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కూడా బీసీలకు ఇచ్చి.. తద్వారా లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటాలని వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నది. అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇటు కులగణన, అటు 4 పథకాలను ఒకే రోజు ప్రారంభించింది. ఇచ్చిన మాట అమలు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ముందుకు సాగుతున్నది. ఇందులో భాగంగా శాస్త్రీయంగా, సమగ్రంగా, పకడ్బందీగా కుల గణనను నిర్వహించి.. బీసీలతోపాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓసీల జనాభా లెక్కలు తేల్చినట్టు ప్రభుత్వం ప్రకటించింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా కుల గణన చేశామని ఆ పార్టీ నేతలు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. సంక్షేమ, అభివృద్ధి పనులకు కులగణన డేటా ఉపయోగంగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్టుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను రాజకీయంగా కల్పిస్తామని, లీగల్ గా చిక్కులు వచ్చినా పార్టీపరంగా న్యాయం చేసి.. మాటకు కట్టుబడి ఉంటామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ఒకేరోజు ప్రారంభించింది. ఈ పథకాలను గడప గడపకూ అందించాలని ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం.. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేసింది. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతోపాటు వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధుల ద్వారా కుల గణన అంశంతోపాటు 4 పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి, పార్లమెంట్ ఎన్నికల్లో కోలుకోలేని దెబ్బ తగిలిన బీఆర్ఎస్ పార్టీ మళ్లీ ప్రజల్లో సానుభూతి సాధించుకుని, వచ్చే ఎన్నికలకు సిద్ధంకావాలని చూస్తోంది. అందుకే ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉంటున్నది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా కనీసం పరువు నిలుపుకోవాలని బీఆర్ఎస్ తన వ్యూహాలకు పదును పెట్టింది. ప్రభుత్వం బహిర్గతం చేసిన కుల గణన లెక్కలు తప్పుల తడకగా ఉన్నాయని ఆ పార్టీ బీసీ నేతలతో విమర్శలు చేయిస్తున్నది. ఈ సర్వే పెద్ద బోగస్ అంటూ బీసీలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నది. ఇది బీసీ వ్యతిరేక ప్రభుత్వమని ముద్ర వేసేందుకు బీసీలను ప్రధానాస్త్రంగా వినియోగించుకుంటున్నది.

**ద్రవ్యోల్బణం అరికట్టడానికి...దిగుమతులపై సుంకాలు తగ్గేలా చేయడానికి ముందుగా మన విదేశాంగ విధానం సమీక్షించుకోవాలి. దేశంలో వస్తూత్పత్తి పెరిగేలా చేకోవడంలో మనం చైనా నుంచి నేర్చుకోవాలి. వియత్నాం,క్యూబా, కొరియా లాంటి దేశాలు కూడా ప్రపంచంతో పోటీపడగలిగేలా వస్తూత్పత్తిలో ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికీ మనం ఎలక్ట్రానిక్ గూడ్స్ విషయంలో ప్రపంచ దేశాలపైనే ఆధారపడి ఉన్నాం.**

గూగుల్ సిఇవో, మైక్రోసాఫ్ట్ సిఇవోలు మనవారే ఉన్నా..ఈ రంగంలో మనం అంతగా రాణించడం లేదు.



## జనాభాకు తగ్గట్లుగా వస్తూత్పత్తి ఏదీ ?!

దేశీయంగా మన ఉత్పత్తులను పెంచుకుని మనం సుంకాలు విధించే స్థితిలో ఉంటే..అవి ప్రపంచ దేశాలకు అవసరమైతే మన డిమాండ్ పెరుగుతుంది. మేకిన్ ఇండియా, ఓకల్ ఫర్ లోకల్ వంటి నినాదాలు క్షేత్రస్థాయికి వెళ్లడం లేదు. దేశంలో మానవవనరులు విపరీతంగా ఉన్నాయి. జనాభా 140 కోట్లు దాటి చైనాను మించి పోయాం. చైనా లాగా వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో మనం ముందుకు పోవాలి. అందుకు అనుగుణంగా నిర్ణయాలు, ప్రోత్సాహకాలు అసవరం. మనదగ్గర పండే పంటలకు గిట్టుబాటు ధరలతో పాటు, ఎగుమతులు చేసుకునేలా సరళీకరణ విధానాలు రావాలి. అప్పుడే బియ్యం, మిర్చి, పత్తి వంటివి ఎగుమతి కాగలవు. అలా మన వస్తువులకు సుంకాలను మనమే విధించగలం. ఇప్పుడు అమెరికా సుంకాలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మనకు అవసరమున్న వస్తువులనే దిగుమతి చేసుకుంటే సుంకాల బాధతో పాటు, విదేశీమారకం బాధ తప్పుతుంది. కానీ దేశంలో ఇన్నేళ్లయినా ఈ విషయంలో మనం స్పష్టతతో లేమా అన్న అనుమానం కలుగుతోంది. అందుకే విదేశాలు ముఖ్యంగా అమెరికా లాంటి దేశాలు తీసుకునే నిర్ణయాలతో మన ఆర్థిక వ్యవస్థ, మార్కెట్లు ఒడిదుడుకులకు గురవుతున్నాం. చైనాలో అలాంటి పరిస్థితి మాత్రం కానరావడం లేదు. అందుకే అమెరికా అధ్యక్షుడిగా గెలిచిన డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో మన దేశంలోని సామాన్యులందరిపై ప్రభావం పడుతున్నది. సుంకాలు పెంచుతామని హెచ్చరించారు. ఇటీవల ట్రంప్ తీసుకున్న పలు

నిర్ణయాలతో డాలర్ క్రమంగాబలపడుతున్నది.అదే క్రమంలో మన రూపాయి మరింత బలహీన పడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియా నుంచి వేల కోట్లను యూఎస్‌కు తరలించుకుపోతుండడంతో మన

స్టాక్‌మార్కెట్లు కుదేలవుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్రమంగా పతనమై.. మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల రేట్లు పెరుగు తున్నాయి. దీంతో విదేశీ మరకాల నిల్వలు క్రమంగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా చమురు ధరలు పెరగడం వల్ల నిత్యావసరాల రేట్లు పైకి ఎగబాకుతున్నాయి. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు గోల్డ్ వైపు చూస్తుండడంతో వాటి రేట్లు సైతం అనూహ్యంగా అందనంతగా పెరుగుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే త్వరలోనే డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.100కు, గోల్డ్‌రేట్‌రూ.లక్షకు చేరుతుందని.. దీని వల్ల మనదేశంలోని సామాన్యులపై మరింత భారం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే బంగారం ధరలు చుక్కలు చూపుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రోజురోజుకూ పతన మవుతున్నది. ఇటీవలి కాలంలో వేగంగా పడిపోతున్న రూపాయి మారకం విలువ ఫిబ్రవరి 5న 87.38 ఆల్ టైమ్ కనిష్టానికి చేరింది. గతేడాది నవంబర్6న అమెరికా ఎన్నికల్లో ట్రంప్‌విజయం సాధించడంతో డాలర్ బలపడ్తూ వస్తున్నది. ఇది రూపాయి విలువపై ప్రభావం చూపుతున్నది. నవంబర్ 5న డాలర్‌తో పోలిస్తే రూ.84.16 గా ఉన్న రూపాయి విలువ క్రమంగా తగ్గుతూ డిసెంబర్19న 85 మార్క్ చేరింది. ట్రంప్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించాక దూకుడుగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో కేవలం నెలన్నర వ్యవధిలో డాలర్‌విలువ 2 రూపాయల మేర పెరిగింది. ఇటీవల ట్రంప్.. కెనడా, మెక్సికో దేశాల వస్తువులపై

25 శాతం, చైనా వస్తువులపై 10 శాతం దిగుమతి సుంకం విధించారు. దీంతో అంతర్జాతీయంగా సంక్షోభ పరిస్థితులు నెలకొని డాలర్ బలపడుతుండగా, డాలర్‌పైనే ఎక్కువగా ఆధారపడి ఉన్న ఆసియా కరెన్సీలు

పతనం అవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ రాణిస్తుండడం, అక్కడ బాండ్లపై మంచి రిటర్న్స్ వస్తుండటంతో మన దగ్గర విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్తున్నాయి. మన స్టాక్ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు జనవరి నుంచి ఇప్పటివరకు రూ.68,441 కోట్లకు పైగా వెనక్కి పట్టుకు పోయారు. దీని వల్ల స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్ల మేర ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోతోంది. డాలర్లకు డిమాండ్ పెరిగి, రూపాయి బలహీనపడుతోంది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు దారుణంగా పెరిగిపోతున్నాయి. దీంతో దిగుమతులు ఖరీదవుతున్నాయి. మరోపక్క ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయాలు, లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి, ఉద్యోగాల్లో కోత, సరకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. అటు విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు, ఖర్చుల మొత్తం పెరిగి తల్లిదండ్రులు తల పట్టుకుంటున్నారు. ద్రవ్యోల్బణం పెరగడం, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించడంతో మున్ముందు నిత్యావసరాల ధరలు మరింత పెరుగుతాయనే భయాందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో దేశీయంగా మానవవనులను ఉపయోగించుకోవాలి. ఏదో ఒకపనిద్వారా ప్రపంచానికి అవసరమైన వస్తువుల ఉత్పత్తిపై దృష్టి సారించాలి. దీంతో నిరుద్యోగం నిర్మూలించడంతో పాటు, వస్తూత్పత్తి పెరిగి, అంతర్జాతీయ మార్కెట్‌లో నిలదొక్కుకోగలం.

## నేడు సంత్ సేవాలాల్ జయంతి

**భా**రతగడ్డపై పలు సందర్భాల్లో కారణ జన్ములు అనేకులు జన్మించారు. అలాంటి వారిలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఒకరు. సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవంగా నిలిచాడు. 1739 ఫిబ్రవరి 15న అనంతపూర్ జిల్లా రాంజీనాయక్ తండాలో భీమా నాయక్, ధర్మిణి భాయి దంపతులకు జన్మించాడు. చిన్నతనం నుంచే ఆయనలో సేవాగుణం ఉండేది. ఆవులు కాయడానికి వెళ్ళేటప్పుడు తల్లి కట్టియిచ్చిన సద్దిని తాను తినకుండా ఆకలితో ఉన్నవాళ్లకు పెట్టేసేవాడు. తాను బంకమట్టితో రొట్టెలు చేసుకొని తినేవాడు. ఈ వింత ప్రవర్తన తల్లిదండ్రులకు, తండాలోని జనాలకు ఆశ్చర్యం కలిగించేది. జాతర్ల సమయంలో జంతుబలిని ఒప్పుకునేవాడు కాదు. 'ఒకవేళ అమ్మవారికి బలి ఇష్టమైతే నేనే బలై పోతాను' అని సేవాలాల్ అమ్మవారి కాళ్ల దగ్గర తన తలను ఉంచుతాడు. 'నా రక్తాన్ని నైవేద్యంగా స్వీకరించి బంజారాలకు వరాలు ఇవ్వమ'ని ప్రార్థిస్తాడు. అమ్మవారు కరుణిస్తుంది. 'నిజమైన భక్తుడు సమాజానికి సేవకుడు. అతని నాయకత్వంలో ప్రయాణించండి' అని జగదాంబ ఆశీర్వదిస్తుంది. అప్పటి నుంచి జగదాంబ మాతనే తన గురువుగా స్వీకరించాడు. ఆయన లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చాడు. 10 కోట్ల లంబాడా ప్రజలు ఎక్కడైనా ఒకే రకంగా నేడు మాట్లాడు కోగలుగు తున్నారంటే అది ఆచన చలవే అని చెప్పక తప్పదు. స్థిర నివాసం లేకున్నా తమ కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, విలక్షణమైన దుస్తులు, ఆభరణాలతో బంజారాలు తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నారు. 'సాతీ భవానీ పూజా విధానాలు ఆచరించే బంజారాల జాతికి ఆయనే దార్శనికుడు. రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు బంజారాలు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగించేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లిం పాలకుల మత ప్రచారంతో బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురయ్యింది. అలాంటి పరిస్థితులలో బంజారాలను మంచిమార్గంలో నడిపించడానికి సేవాలాల్ అవతరించారు. ఆయన బోధనల ద్వారా బంజారాజాతి నడుచుకుంది.సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారు. వీరిలో 'పెరిఫర్' ఒకటి. ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులు అరికట్టడం, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం మొదలైనవి ముఖ్యమైనవి.

**ఇ**సుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించా లని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించడంతో జిల్లా అధికారుల్లో కదలిక వచ్చింది. అలాగే సిఎస్ కూడా సమీక్షించికలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. దీంతో పరిస్థితి దారికి వస్తోంది. ఇసుక అందుబాటులో లేక ఏడాదిగా నిలిచిపోయిన నిర్మాణ పనులు పుంజుకునే అవకాశాలున్నాయి. ఇసుక రీచ్‌లను గుర్తించేందుకు మీనమేషాలు లెక్కపెట్టిన మైనింగ్ అధికారులు అక్రమ దందాను అడ్డుకునేందుకు తమ శాఖలో సరిపడా స్టాఫ్ లేదని చెబుతూ వచ్చారు. దీంతో జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, ప్రభుత్వ భవనాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకూ ఇసుక కొరత తప్పలేదు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఇండ్లు కట్టుకోవడానికి ఇసుక అందుబాటులో లేక తిప్పలు పడ్డారు. ఇదే అదనుగా ట్రాక్టర్‌కు రూ.6,500, టిప్పర్‌కు రూ.60 వేల

వాగులను తోడేస్తున్నా పట్టించుకోలేదన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఇసుక దందాకు అడ్డుకట్ట పడుతుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం నేలచూపులు చూస్తున్న విషయ విదితమే. దీనికితోడు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఇష్టారాజ్యంగా ఇసుక తోడేస్తుండటం, అధికారులు, కాంట్రాక్టర్లు వారితో మిలాఖతై ఇసుక దోపిడీకి తెరలేపడం ఆదాయంపై తీవ్రంగా ప్రభావం చూపిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా టీజీఎండీసీ ఆదాయం గణనీయంగా పడిపోయింది. పరిస్థితి ఇలాగే ఉంటే ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న పరిస్థితులే మళ్లీ పునరావృతమయ్యే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఇసుక ఆదాయాన్ని రూ.832 కోట్లకు పెంచాలని

## ఇసుక రీచ్‌ల అక్రమాలపై అధికారుల దృష్టి

### నిఘా పెంచిన అధికార యంత్రాంగం
### సిఎం ఆదేశాలతో దారికి వస్తున్న పరిస్థితి

చొప్పున ఇసుక మాఫియా వసూలు చేయడంతో నిర్మాణం రంగం కుదేలైంది.డిండి పరివాహక పరిసర ప్రాంత గ్రామాల్లో పగలు రాత్రి అంటూ తేడా ఉండదు. దుందుభి నది పరివాహక గ్రామాల్లో జేసీబీలను వాగుల్లోకి దింపి ఇసుకను తోడేస్తున్న మాఫియా, ఇసుకను జిల్లా సరిహద్దులు దాటించి హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఇక ఇసుక తరలిస్తున్న గ్రామాల్లో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయి. పార్టీలు, గ్రూపుల వారీగా ఇసుకను తరలించేందుకు పోటీ పడుతున్నాయి. అధికారుల చర్యలతో పరివాహక ప్రాంత గ్రామాల్లో ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్ల నుంచి విముక్తి దొరుకుతుందని ఆయా ప్రాంత రైతులు అంటున్నారు. డిండి వాగు మాఫియాకు అడ్డాగా మారింది. మిడ్జిల్, తాడూరు, తిమ్మాజీపేట, తెల్కపల్లి, వంగూరు, కల్వకుర్తి, ఉప్పునుంతల మండలాల నుంచి అడ్డగోలుగా ఇసుక తరలిస్తున్నా మైనింగ్, పోలీస్, రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించారు. కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి మండలాల్లోని చిన్నా చితక వాగులను వదలని ఇసుక మాఫియా పొలిటికల్? సపోర్ట్?తో

టీజీఎండీసీ ల క్ష్యంగా పెట్టుకున్నది. ఇసుక రీచ్‌ల వద్ద మూ డు షిఫ్టుల్లో పనిచేసే విధంగా ప్రణాళికలు రూ పొందించింది. అయితే, కంచె చేను మేసిన చందంగా మైనింగ్, రవాణా, విజిలెన్స్ విభాగం అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న నేపథ్యంలో ఈ లక్ష్యాన్ని అందుకుంటుందా అన్నది చూడాలి.డిండి వాగులో ఇసుకను తోడే ప్రాంతాలను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ఇసుక తోడేందుకు వాడే హిటాచీ, జేసీబీలు, రవాణకు వాడే ట్రాక్టర్లు, టిప్పర్లను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులను అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు. ఇసుకతో పాటు మైనింగ్ దందాకు అడ్డుకట్ట వేస్తామని స్పష్టం చేశారు. ఇసుక దందాను అడ్డుకునేందుకు డీఎస్పీ నేతృత్వంలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేశారు. మైనింగ్ శాఖ గుర్తించిన రీచ్ ల నుంచి సాండ్‌ట్యాక్సీ ద్వారా ఇసుక వినియోగానికి అనుమతులు ఇవ్వనున్నారు. అధికారికంగా గుర్తించిన ఇసుక రీచ్‌ల వద్ద మైనింగ్, రెవెన్యూ, పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయనున్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 15-2-2025
5

# పోలె పల్లి జాతరకు వచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**మద్దూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య సౌకర్యాలు భక్తులకు 24 గంటలపాటు అందుబాటులో ఉంచాలి.జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అదనంగా బస్సులు ఏర్పాటు, పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షణ చేపడుతుందన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం, పోలె పల్లి గ్రామం ఎల్లమ్మ జాతర నిర్వహిస్తున్నందున జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్ లతో కలిసి సంబంధిత అధికారులతో ఆలయ ప్రాంగణ మందిరంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ కలెక్టర్ మాట్లాడుతూ 21 రాష్ట్ర ముఖ్య మంత్రి రానున్న నేపథ్యంలో పూర్తి స్థాయి లో ఏర్పాట్లు చేయాలన్నారు. వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నందున జాతరకు వచ్చే సుమారు లక్షకు పైగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షణ చేపట్టాలన్నారు.జాతర నిర్వహణపై రోజువారీగా సమీక్షించుకుంటూ ముందుకు పోవాలన్నారునిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, అవసరమైతే జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు.వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అత్యవసరమయ్యే మందులు అందుబాటులో ఉంచుకోవాలని, డాక్టర్లు, వైద్య సిబ్బంది భక్తులకు నిరంతరం సేవలందిస్తూ 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు.శానిటేషన్ విస్తృతంగా చేపట్టి బ్లీచింగ్ చేయించాలని, త్రాగునీరు క్లోరినేషన్ చేయించాలని, దోమల నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు.భక్తుల కొరకు ఆర్టీసీ అధికారులు అదనంగా బస్సులను వేయాలన్నారు. నాలుగు పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలనీ,ఇంజనీరింగ్ శాఖ అధికారులు ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా బార్ కేడింగ్ చేపట్టాలన్నారు. ఆర్చి నుండి దేవాలయం వరకు రోడ్డు లేవలింగ్ పనులు చేపట్టాలని, జాతరకు సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు త్రాగునీరు, మొబైల్ టై లెట్స్ ఏర్పాటు చేయుటకు ప్రణాళిక లు సిద్ధం చేయాలన్నారు.కంట్రోల్ ఏర్పాటు చేయాలనీ, పోలీస్, రెవిన్యూ, పంచాయతీ, వైద్య ఆరోగ్య, విద్యుత్, షిఫ్ట్ లవారీగా సిబ్బంది ని ఏర్పాటు చేయాలన్నారు.జాతర నిర్వహిస్తున్న వారం రోజులు ఆలయం విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా కనిపించాలని, ఆలయ ప్రాంగణమంతా లైట్లు ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.అనంతరం హెలిప్యాడ్, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించారు.ఎల్లమ్మ అమ్మ వారిని దర్శనం చేసుకున్నారు. ఈ సమన్వయ సమావేశంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, దేవాలయం ఇ ఓ రాజేందర్ రెడ్డి,, చైర్మన్ జయరాం డి పి ఓ, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ, , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతనంగా శ్రీ సీతారాముల వారి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో శ్రీ పబ్బతాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా శ్రీ సీతారాముల వారి దేవాలయం నిర్మాణానికి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సీతారాముల వారికి లక్ష్మయ్య శాస్త్రి ద్వారా పూజ కార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగింది. దేవాలయ నిర్మాణానికి కావలసినంత ఇసుకను గ్రామ రెవెన్యూ శివారులోని వెంకటాద్రి చెరువులో ఉన్న ఇసుకను, మట్టిని ఆలయ నిర్మాణానికి ఉపయోగించుటకు గ్రామస్తులు, భక్తులు ఎవరు ఎలాంటి అభ్యంతరము చెప్పవద్దని గ్రామ పెద్దల భక్తుల సమక్షంలో తీర్మానం చేయడం జరిగింది. ఈ విషయంలో ఏ ఒక్కరూ అభ్యంతరం చెప్పకుండా ఆలయ నిర్మాణానికి సహకరించాలని ఒప్పందం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో మేళాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

వార్డ్ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

రాబోయే వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు

100 శాతం ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ వసూలు చేయాలి

పెద్దపల్లి పురపాలక భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంతిని రఘు ఫిబ్రవరి -14: న్యూస్:** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఎల్.ఆర్.ఎస్, ట్రేడ్ లైసెన్స్ , వివిధ మేళాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని పురపాలక భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పురపాలక భాగంలోని ప్రతి సెక్షన్ ను కలెక్టర్ పరిశీలించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్.ఆర్.ఎస్, ట్రేడ్ లైసెన్స్ మేళాలను కలెక్టర్ సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలో 100 శాతం ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్స్ వసూలు పూర్తి చేయాలని అన్నారు. వార్డు అధికారులు మున్సిపల్ చట్టాల పై అవగాహన పెంచుకోవాలని క్షేత్ర స్థాయిలో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ప్రజలకు త్రాగు నీటి ఇబ్బందులు లేకుండా మందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మేనేజర్ శివప్రసాద్, ఏ ఈ సతీష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలోని వివిధ డివిజన్ లలో పర్యటించి జిల్లా అదనపు కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంథని రఘు ఫిబ్రవరి 14 న్యూస్ :** పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , అరుణ శ్రీ రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె, అరుణ శ్రీ శుక్రవారం నగరంలోని వివిధ డివిజన్ లలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ తీరు, వివిధ సమస్యలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా పి కె రామయ్య కాలనీ లోని ఎం పి పి ఎస్ పాటశాల సందర్శించారు. పాటశాల విద్యార్థుల సౌకర్యార్థం ఎన్ టి పి సి సంస్థ ఆద్వర్యంలో డైనింగ్ హాల్ నిర్మించినప్పటికీ ఇంకా ప్రారంభించ లేదని ఉపాధ్యాయులు , విద్యార్థులు దృష్టికి తీసురావడంతో సంబందిత ఎన్ టి పి సి అధికారులతో ఫోన్ లో సంప్రదించి వెంటనే ఉపయోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే లోతట్టు ప్రాంతాన్ని ఫ్లైయాష్ తో నింపి చదును చేయించాలని ఎన్ టి పి సి అధికారులను ఆదేశించారు. అనంతరం మార్కండేయ కాలనీ లో నాలా ఆక్రమణకు గురయిన ప్రాంతాన్ని పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన సదరు నాలా ఆక్రమణ లను తొలగించాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఆదేశించారు. వీధి వ్యాపారుల సౌకర్యార్ధం వెండి%శీ%గ్ జోన్స్ ఏర్పాటు చేసి కియోస్క్ లు నిర్మించడానికి సప్తగిరి కాలనీ , గోదావరి ఖని బస్ స్టాండ్ ప్రాంతాల్లో సానుకూల ప్రదేశాలను పరిశీలించారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థకు చెందిన వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగ శబ్-ఏ-బరత్ వేడుకలు

**కమాన్ పూర్ ఫిబ్రవరి 14. కమాన్ పూర్ మండలంలో శబ్ ఏ బరాత్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.**



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంతిని రఘు ఫిబ్రవరి 14 న్యూస్ :** మండలంలోని గుండారం మండల కేంద్రంలో ఈ వేడుకలను ముస్లిం సోదరులు జరుపుకున్నారు. ముందుగా తమ తమ ఇండ్లలో వంటకాలు వండుకొని తమ తమ స్వర్గస్తులైన కుటుంబ సభ్యులకు ఫాతిహా ఇవ్వడం ఆనవాయితీ. అలాగే రాత్రంతా మసీదులో జాగారం చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం తమ పూర్వీకుల కోసం సమాధుల వద్దకు వెళ్లి సమాధులపై పూలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శబ్ ఏ బ రత్ ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం షాబాన్ నెలలో 15వ తేదీన వస్తుంది. ఏ భరత్ విశిష్టత గురించి మత గురువులు వివరించారు. ఈ కార్యక్రమంలో రఫీక్ అహ్మద్ ఖాన్ షౌకత్ ఖాన్ ఖాలీ ఖ్క్, ఇంతియాజ్, మతిన్ ఖాన్, ఆల్ఫాన్ ఖాన్, సజ్జు, దిల్లు, హబీబ్, లల్లు, షాకీర్ ,జాకీర్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వర్కాల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్ ఫిబ్రవరి 14, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్, మండల పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన కార్యకర్తల సమక్షంలో వెంకటేష్ గౌడ్ కేక్ను కట్ చేసి సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్, మండల పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, మున్సిపల్ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్, టీడీపీ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, గుమ్మడి అంజిరెడ్డి, పోలజు గోవిందా చారి, యాట వెంకటేశం, తడక కోటేశ్వర్, సిలివేరు రాజు, చిన్నం కృష్ణ, బొదుల గణేష్, తూర్పాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

**చిన్న కొండూరు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం**

**ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణలు**

**వివిధ పాత్రలలో విద్యార్థులు విద్యార్థులు..**




**చౌటుప్పల్ ఫిబ్రవరి 14, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల్ మండలం, చిన్న కొండూరు గ్రామంలోని స్వపరిపాలన దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల బాలికలు ఒక్క రోజు అధికారులుగా ఉపాధ్యాయుల పాత్రల కు జీవం పోశారు. కలెక్టర్ గా జి వరలక్ష్మి, డిఇఓగా వరుణ్ కుమార్, ఎడ్యుకేషన్ మినిస్టర్ గా మనోజ్ కుమార్, ఎమ్మార్వో గా చైత్ర, ఎంఈవో గా దత్తాత్రేయ లు పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శిరీష, సహ ఉపాధ్యాయులు ఏ క్రాంతి, కే విజయలక్ష్మి, ఎం భాస్కర్ లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఢిల్లీలో బీజేపీ ఘన విజయం -కమాన్ పూర్ లో హర్షాతిరేకాలు

**ఢిల్లీలో బీజేపీ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా కమాన్ పూర్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా సంబరాలు నిర్వహించారు.**

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంథని రఘు ఫిబ్రవరి 14 న్యూస్ :** ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చ గిరి రాము గారు మాట్లాడుతూ, "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంపై నమ్మకంతో ఢిల్లీ ప్రజలు బీజేపీకి అపూర్వ విజయాన్ని అందించారు. ఢిల్లీ అభివృద్ధి కోసం ప్రజలు బీజేపీకి మద్దతు తెలిపారు" అని పేర్కొన్నారు.అలాగే, "ఆమ్ ఆద్మీ పార్టీ లిక్కర్ స్కాంలో ఇరుక్కొని పరిపాలనను పూర్తిగా అవినీతిమయం చేసింది. దాంతో, ఢిల్లీ ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారు. ఇండియా కూటమి పేరుతో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తామని చెప్పినా, ఢిల్లీలో ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఇది కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు క్షీణిస్తుందనడానికి మరో ఉదాహరణ" అని ఆయన వ్యాఖ్యానించారు."రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ జెండా ఎగరడం ఖాయం. ఢిల్లీలో సాధించిన ఘన విజయాన్ని మాదిరిగానే రాబోయే తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో, అలాగే కరీంనగర్ పట్టభద్రుల మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బీజేపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని" ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ బిజెపి మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్ బిజెపి నాయకులు మచ్చ గిరి రాము, మట్ట శంకర్, జంగపల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, వడ్లకొండ తిరుపతి, పడాల కనకయ్య, గాడిచర్ల రామస్వామి, రాజలింగు, పంత కాని విశ్వతేజ, పెద్దపల్లి శ్యాంసుందర్, అగ్గి శ్రావణ్, జంగ పల్లి శేఖర్, గోపు పర్వతాలు, రాజబాబు, రాహుల్, అశోక్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



# వార్డెన్లు విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలి...!

## డైట్,కాస్మోటిక్ ఛార్జీల పెంపు విప్లవాత్మకమైన నిర్ణయం...!

## జిల్లాలో 104 ప్రభుత్వ గురుకుల,వసతి గృహాలకు రూ.25 లక్షల వంట సామాగ్రి పంపిణీ...!

## రాష్ట్ర బడ్జెట్ లో 7 శాతంకు పైగా నిధులను విద్యాశాఖకు కేటాయింపు...!

## కలెక్టర్ చొరవతో వసతి గృహాలకు వంట సామాగ్రిని అందించడం అభినందనీయం...!

## తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్





**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రభుత్వ వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులను వార్డెన్లు తమ స్వంత పిల్లలుగా భావించి వారికి ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.శుక్రవారం వికారాబాద్ కలెక్టర్ కార్యాలయ సమావేశ హాల్ నందు జిల్లాలోని 104 ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ, ప్రభుత్వ, గురుకుల వసతి గృహాలకు శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి రూ. 25 లక్షల విలువైన వంట సామాగ్రిని వార్డెన్ లకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని నిధులను సమీకరించి ప్రభుత్వ వసతి గృహాలకు వంట సామాగ్రిని అందించడం అభినందనీయమన్నారు.ప్రభుత్వ హాస్టల్ లలో వసతుల కల్పనకు ప్రభుత్వం నుంచి నిధులను మంజూరు చేయించడానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర బడ్జెట్ లో 7 శాతంకు పైగా నిధులను విద్యాశాఖకు కేటాయించిందని అన్నారు.వంట సామాగ్రితో వసతి గృహాలలో వంటలు మరింత సులభంగా, పరిశుభ్రంగా చేయడానికి ఉపయోగపడుతాయని, విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందని అన్నారు.ప్రభుత్వ హాస్టళ్ళు, గురుకులాల్లో 8 లక్షల మంది వసతి పొందుతున్నారన్నారు. పదేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచుతూ విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందుతుందని చెప్పారు.ప్రభుత్వ హాస్టళ్లలో సన్న బియ్యంతో అన్నం పెడుతున్నారు.మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు సరిగ్గా పెడుతున్నారా లేదా అని పరిశీలించడానికి శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు ప్రభుత్వ హాస్టళ్ళను నిరంతరం తనిఖీ చేస్తున్నారన్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు.అన్ని వర్గాల పిల్లలు కలిసి మెలిసి చదువుకోవడానికి అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక మొదటిసారి డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టిందన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో పాఠశాలలు, వసతి గృహాలను ఆధునికరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, అదనాలు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, డిఆర్డిఏ శ్రీనివాస్. ఎస్సీ సంక్షేమ అధికారి మల్లేశం, ఉపేందర్, కమలాకర్ రెడ్డి, రేణుకా దేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి గుర్తించుటకు రామగుండం మున్సిపల్ కార్యలయం లో ఎక్స్ రే పరీక్షలు డి ఎం అండ్ హెచ్ ఓ అన్న ప్రసన్న

పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంథని రఘు ఫిబ్రవరి 14 న్యూస్ : జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించుచున్న 100 రోజుల నిక్షయ్ శివిర్ లో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, రామగుండం యందు క్షయ వ్యాధి అనుమానితులను ఎక్స్ రే పరీక్షలను నిర్వహించుటకు గాను, జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక శ్రద్ధ మరియు సహకారం తో ఎక్స్ రే పోర్ట బుల్ పరికరమును కొని ఏర్పాటు చేయడమైనది అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి గారు తెలియజేశారు. ఆలస్యముగా క్షయ వ్యాధి ని గుర్తించడం వలన ఇది సోకిన వారిలో మరణాలు ఎక్కువగా సంభవించు చున్నవి, కావున త్వరగా గుర్తించుటకు నిక్షయ్ శివిర్ కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుంది.క్షయ వ్యాధి ఎక్కువగా సోకె అవకాశం గలవారు:

1. 60 సంవత్సరముల వయసు పైబడిన వారు, మద్యపానము మరియు ధూమపానం అలవాటు గలవారు.
2. దయాబెటిక్ వున్నవారు , ఇమ్యూనో సప్రె సివ్ మందులు వాడేవారు, ఏ . ఆర్ . టి మందులు వాడేవారు ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ అయినవారు మరియు మంచాన పడ్డవారు (బెడ్ రిడ్డన్)
3. బరువు తక్కువ కలవారు అనగా బి.ఎం. ఐ. 18.5 కంటే తక్కువ ఉన్న వారు
4. గత ఐదు సంవత్సరముల నుండి క్షయ వ్యాధి సోకి నయం అయిన వారు,
5. గత మూడు సంవత్సరముల నుండి వ్యాధి గ్రస్తులుగా గుర్తించబడిన వారి కుటుంబ సభ్యులు
6. వలస కార్మిక సమూహాలకు చెందిన వారు అనగా మిల్లులలో , ఇటుక బట్టీల కార్మికులు పై వారిని ఆరోగ్య సిబ్బంది జిల్లాలో 93,142 మందిని గుర్తించడం జరిగింది, వీరిలో 20% శాతం అనగా 18,628 మందికి క్షయ వ్యాధి లక్షణాలు ఉండే అవకాశం ఉంది.

**క్షయ వ్యాధి లక్షణాలు :**

- విడివడని దగ్గు • తెమడలో రక్తం పడటం
- ఛాతిలో నొప్పి • సాయం కాలం పెరిగే జ్వరం
- ఆకస్మికంగా బరువు తగ్గడం
- ఏదయినా శరీర భాగంలో గుల్లలు ( వాపు రావడం)
- రాత్రి పూట చమటలు • అలసట , నీరసం
- వ్యాధి ఎక్కువగా సోకే అవకాశం గలవారు పై లక్షణాలు ఉన్నచో మరియు తెమడ పరీక్షలలో నెగిటివ్ వచ్చి క్షయ లక్షణాలు ఉన్నవారికి కూడా ఎక్స్ రే పరీక్షలు , రామగుండము మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఎక్స్ రే కేంద్రం లో నిర్వహిస్తారు.ఈ కేంద్రం రామగుండము ఏరియా లోని ప్రజలకు అందుబాటులో ఉంటుంది అన్నారు. ఈ ఏరియా పరిధిలోని 6 పట్టణ ఆరోగ్య కేంద్రాల, 2 బస్తిదవాఖానాల మరియు 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రజలు వినియోగించు కోవాలి అన్నారు. అవి ...
- యూపీహెచ్ సి రామగుండము • యూపీహెచ్ సి ఆల్లూర్
- యూపీహెచ్ సి 5 ఇంక్లైన్ కాలనీ
- యూపీహెచ్ సి జనగాం • యూపీహెచ్ సి లక్ష్మిపూర్
- యూపీహెచ్ సి అడ్డగుంటపల్లి • పీహెచ్ సి రామగుండము
- పీహెచ్ సి పుట్నూర్ • పీహెచ్ సి అంతర్గాము
- పీహెచ్ సి బసంత్ నగర్
- బస్తిదవాఖాన ఖాజీ పల్లి %ఢ% పి. కె . రామయ్య కాలనీ పై కేంద్రాల లోని అనుమానితులు వారికి ఇచ్చిన తేది రోజు న మాత్రమే వారి ఏరియా పీహెచ్ సి యందు ఆశ లేదా ఆరోగ్య కార్యకర్త ద్వారా నిక్షయ్ పోర్టల్ నందు నమోదు చేసుకొని ఎక్స్ రే పరీక్ష కు వెళ్ళాలి అన్నారు. కావున ఈ అవకాశాన్ని రామగుండం గోదావరిఖని ఏరియా ప్రజలు వినియోగించుకొని క్షయ వ్యాధి నివారణకు తోడ్పాటు అందించాలి అని కోరారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి పెద్దపెల్లి.

# కుటుంబ కలహాలతో మహిళ మృతి



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** కుటుంబ కలహాలతో మహిళ మృతి చెందిన సంఘటన మునుగోడు మండలంలో చోటుచేసుకుంది.. వివరాల్లోకెళితే మండల పరిధిలోని గ్రామానికి చెందిన నిమ్మల నాగరాజు భార్య మానస లకు ఒక కుమారుడు,కూతురు గలదు. మానస భర్తతో గొడవపడి ఇంట్లో ఎవరులేని సమయంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకోవడం జరిగినది. గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది..

# పెద్దపల్లి జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు - తస్మాత్ జాగ్రత్త- అగ్గి తెగులు- రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి విజ్ఞప్తి

| S.No | Mandal | Private Dealers | Societies | TS Markfed buffer stock including CRP stock of 300 Mts | Ware House | Total |
|---|---|---|---|---|---|---|
| 1 | Anthergaon | 0 | 15 | | | 15 |
| 2 | Dharmaram | 36 | 55 | | | 91 |
| 3 | Eligaid | 33 | 95 | | | 128 |
| 4 | Julaplli | 3 | 38 | | | 41 |
| 5 | Kamnapur | 73 | 25 | | | 99 |
| 6 | Manthnai | 68 | 55 | | | 123 |
| 7 | Mutharam | 55 | 63 | | | 118 |
| 8 | Odela | 54 | 45 | | | 99 |
| 9 | Palakurthy | 4 | 21 | | | 25 |
| 10 | Peddapalli | 556 | 55 | | | 611 |
| 11 | Ramagiri | 14 | 74 | | | 88 |
| 12 | Ramagundam | 11 | 10 | | | 21 |
| 13 | Srirampur | 49 | 67 | | | 116 |
| 14 | Sulthanbad | 23 | 85 | | | 108 |
| | Total | 979 | 704 | 1,575 | 65 | 3,323 |

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంతిని రఘు ఫిబ్రవరి 14 న్యూస్ :** పెద్దపల్లి జిల్లాలోయూరియా నిల్వలు సరిపడా అందుబాటులోఉన్నాయని రైతులకు తెలియజేయడం జరుగుతోంది. యాసంగి సీజన్లో సాగువిస్తీర్ణం , రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 37000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమగుతుందని ప్రణాళికలు తాయారు చేయడం జరిగింది. సరఫరాకోసం అన్నిమండలాల్లో సమగ్రచర్యలు చేపట్టాం. మార్కెఫెడ్ ద్వారా యూరియా నిల్వలను PACS (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ARSK (వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు), DCMS (జిల్లా కోపెరేటివ్మార్కెటింగ్సొసైటీస్) మరియు FPOs (రైతు ఉత్పత్తిదారుల సంస్థలు) ద్వారా రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.. జిల్లాలో నిన్నటి అమ్మకాలు పూర్తవగా మండలాల వారీగా జిల్లాలోయూరియా నిల్వలు:మొత్తంగా పెద్దపల్లి జిల్లాలో 3323 %మీ%ల యూరియా అందుబాటులో ఉంది. రైతులు గమనించవలిసింది ఏమనగా యూరియా వాడకం ఎక్కువైతే అగ్గితీగెలు సోకె ప్రమాదం ఉంది కావున జాగ్రత్తగా వాడవలిసిందిగా కోరడమయినది.ప్రతి మండలంలో సొసైటీలు మరియు ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులోఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా కొనసాగించేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసం వ్యవసాయ శాఖా డైరెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది. ఈ యాసంగి అనగా 01.10.2024 నుండి 14.02.2025 వరకు 30201 %మీం% యూరియా మన జిల్లాకు రావడం జరిగింది.యూరియా సరఫరా అనేది నెల సప్లై ప్లాన్ ప్రకారం ప్రతి రోజు సరఫరా ఉంటుంది. Kribhco,RFCL మరియు %చీదీజూ% యూరియా మొత్తం 2500 టన్నులు యూరియా ఈ వారంలో జిల్లాకు రావడం జరిగింది. రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరంలేదు. జిల్లా యంత్రాగం మరియు జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండలవ్యవసాయఅధికారిని సంప్రదించవచ్చు. యూరియా నిల్వలు అవసరాలకు పూర్తిగా సరిపడే విధంగా సన్నద్ధంగా ఉన్నాయి.

# నకిలీ పత్రాలు సృష్టించి అక్రమాలకు పాల్పడిన వ్యక్తి ఏ1 రిమాండ్... పరారీలో ఏ2...



**చౌటుప్పల్ ఫిబ్రవరి 14, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** నకిలీ పత్రాలు సృష్టించి అక్రమాలకు పాల్పడిన ఘటన చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నకిలీ పత్రాలు సృష్టించి అక్రమాలకు పాల్పడిన వ్యక్తులలో ఏ1. సురిగి అంజయ్య గౌడ్ ను అరెస్టు చేసి రిమాండ్ చేశారు. ఏ2. అయితగొని రాఘవేందర్ గౌడ్ (40), వృత్తి రిపోర్టర్, పరారీలో ఉన్నట్లు తెలిపారు. చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ టౌన్ లో నివసిస్తున్న ఏ1. సురిగి అంజయ్య గౌడ్ (51), వృత్తి: రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. నిందితుడు ఎక్కువగా చౌటుప్పల్, చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో తనకు పరిచయం ఉన్న ఆకుల శ్రీకాంత్, స్వాములవారి లింగోటం, సుర్కంటి మహేందర్ రెడ్డి, లింగారెడ్డిగూడెం, పిల్లలమర్రి మధుసూదన్ రెడ్డి, ఆకుల ధర్మయ్య ఇంకా కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్థులతో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండడానికి తెలిపారు .అయితే నిందితుడు హైదారాబాద్ కు చెందిన బోరం బిక్షపతి రెడ్డి, బోరం వెంకట్ రామ్ రెడ్డి లకు చెందిన 15 ఎకరాల భూమి సర్వే నెంబర్ 288/ఎ3/2, 289/ఎ1/2 తంగడపల్లి గ్రామం, చౌటుప్పల్ మండలం లో ఉన్న భూమిలో నుండి, 05 ఎకరాల 14 గుంటల భూమిని కొనుగోలు చేశాడని తెలిపారు. అందులో ముందుగా 01-14 గుంటల భూమిని 2019 మార్చి 25న సబ్ రిజిస్ట్రార్, చౌటుప్పల్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 4555/2019 ప్రకారం బోరం బిక్షపతి రెడ్డి, బోరం వెంకట్ రామ్ రెడ్డి లు సురిగి అంజయ్య గౌడ్ కు జిపిఏ చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన 04.00 ఏకరాల భూమిని కూడా సేల్ డీడ్ చేశారని అన్నారు. దాని తరువాత గ్రామ పంచాయతీ పర్మిషన్ తో నిందితుడికి ఉన్న 05-14 గుంటల భూమిలో మొత్తం 288 ప్లాట్స్ ను 150, 80 గజాలతో అనాదికారికముగా వెంచర్ వేశాడని తెలిపారు. చౌటుప్పల్ ఏరియా హెచ్ఎండిఏ పరిదిలో ఉన్నందున అట్టి వెంచర్ లో కొన్ని ప్లాట్లు 2019 నుండి అమ్ముతున్నాడు. అంతకు ముందు రిజిస్ట్రేషన్ చేసిన ప్లాట్లకు నాలా కన్వర్షన్ లేకుండానే ఎస్ ఆర్ వో చౌటుప్పల్ రిజిస్ట్రేషన్ చేసినట్లు విచారంలో తేలిందన్నారు. తరువాత 2024 జులై నెలలో కోర్టు జడ్జిమెంట్ ఆదేశాల మేరకు ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయాలంటే నాలా కన్వర్షన్ తప్పకుండా ఉండాలని ఎస్ ఆర్ వో చౌటుప్పల్ వారు చెప్పడంతో, నిందితుడు సురిగి అంజయ్య గౌడ్, నాలా కన్వర్షన్ అప్లై చేయాలంటే బోరం బిక్షపతి రెడ్డి, బోరం వెంకట్ రామ్ రెడ్డి ల ద్వారా అప్లై చేయాలి, కానీ, వారికి నిందితుడు డబ్బులు ఇవ్వవలసి ఉండడముతో, వాళ్ళు తనకు సహకరించరని గ్రహించి, హైదారాబాద్ లో ఉన్న ఏ2. అయితగొని రాఘవేందర్ గౌడ్ (40), వృత్తి రిపోర్టర్, గ్రామం ధామెర, మండలం చౌటుప్పల్, ప్రస్తుత నివాసం హైదారాబాద్ ను సంప్రదించి అతని సహకారముతో గతము లో చౌటుప్పల్ ఆర్డీవో గా పనిచేసిన మహేందర్ రెడ్డి, సంతకాలను ఫోర్జరీ చేసి ఆర్డీవో ఆఫీసు స్టాంపులను తయారు చేసి, బోరం బిక్షపతి రెడ్డి పేరు మీద ప్రొసీడింగ్ నెంబర్ బి/95/2019, తేది: 23.11.2019ను తేది: 14.09.2024 న తయారు చేసి, చౌటుప్పల్ లో రిజిస్ట్రేషన్ ఆఫీసు ప్రక్కన ఉన్న డాక్యుమెంట్ రైటర్ ఆఫీసు కు వెళ్ళి, అక్కడ డాక్యుమెంట్ రైటర్ గా పని చేస్తున్న, సర్దా శేఖర్ కి సురిగి అంజయ్య గౌడ్ తయారు చేసిన ఫోర్జరీ నాలా కన్వర్షన్ కాపీను, తన పేరు మీద ఉన్న జిపిఏ డాక్యుమెంట్ నెంబర్ 4555/2019 ప్రకారం, తేది: 25.03.2019 ను ఇచ్చి బార్యాభర్తలు అయిన పి. నాగేశ్, ప్రియాంక పేర్ల మీద డాక్యుమెంట్ తయారు చేయమని ఇచ్చాడని తెలిపారు. అట్టి డాక్యుమెంట్ ను సర్దా శేఖర్ తయారు చేసిన తరువాత అట్టి డాక్యుమెంట్ కాపీను, ఫోర్జరీ నాలా కన్వర్షన్ కాపీలను ఎస్ ఆర్ వో చౌటుప్పల్ ను సంప్రదించి వారిద్దరికి రిజిస్ట్రేషన్ చేయించాడని తెలిపారు. నిందితుడు అయిన సురిగి అంజయ్య నకిలీ నాల కన్వర్షన్ డాక్యుమెంట్లు సృష్టించి, అవి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సమర్పించి అనేక ప్లాట్లను అక్రమంగా రిజిస్టర్ చేయించినట్లు వెల్లడైందని తెలిపారు. ఒక ఫిర్యాదు ఆధారంగా, చౌటుప్పల్ ఆర్డీవో వి. శేఖర్ రెడ్డి విచారణ జరిపి, ప్రొసీడింగ్ నెంబర్. బి/95/2019 తేది: 23-11-2019 నకిలీగా ఉన్నట్లు నిర్ధారించి దానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చౌటుప్పల్ పోలీసులకు అధికారిక విజ్ఞప్తి అందించగా, చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ దర్యాప్తు నిర్వహించి నిందితుడు నకిలీ పత్రాలు సృష్టించినట్లు నిర్ధారించారు. నకిలీ పత్రాల సృష్టించిన కేసులో నిందితుడిగా నిర్ధారించి, అరెస్ట్ చేసి అతన్ని న్యాయ విచారణ నిమిత్తం రిమాండ్ కు తరలించినట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు.

ప్రజలకు పోలీసువారి విజ్ఞప్తి:

- నకిలీ పత్రాల మోసపూరిత వ్యవహారాలు, భూకబ్జా, మోసాలకు పాల్పడే వ్యక్తుల గురించి పోలీసులకు సమాచారం అందించాలి.
- అక్రమ కార్యకలాపాలను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి పోలీసులకు సహకరించండి.
- ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ పోలీసులు హెచ్చరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి.....

## అదనపు కలెక్టర్ డి.వేణు.. ఎం.సి.సి నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలి

## 36 పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రుల ఎన్నికల, 14 పోలింగ్ కేంద్రాలలో ఉపాధ్యాయ ఎన్నికల నిర్వహణ

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు

## ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్



**పెద్దపల్లి, జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంతిని రఘు ఫిబ్రవరి 14: న్యూస్:** ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి స్థానాలకు ఎన్నికలు మన పెద్దపల్లి జిల్లాలో పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్ల పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, ఎక్కడా తేలికగా తీసుకోకుండా ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో ఉపాధ్యాయుల కోసం 14 పోలింగ్ కేంద్రాలు, పట్టభద్రుల కోసం 36 పోలింగ్ కేంద్రాలను సిద్దం చేశామని, నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు. నామినేషన్లు ఉపసంహరణ ముగిసిన తర్వాత ఉపాధ్యాయ పోటీలో 19 మంది అభ్యర్థులు , పట్టభద్రుల స్థానానికి 56 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, వీటికి సంబంధించి బ్యాలెట్ పేపర్లు అవసరమైన మేర మనకు అందుబాటులోకి వస్తాయని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ అధికారులకు అవసరమైన మొదటి దశ శిక్షణ అందించామని, శిక్షణకు గైర్హాజరైన సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, రెండవ దశ శిక్షణ కార్యక్రమంలో అందరూ పాల్గొనేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఓటర్ల జాబితా ప్రకారం బ్యాలెట్ బాక్స్ లో కేటాయించాలని , అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు అందుబాటులోకి పెట్టుకోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు విధులు నిర్వహించే రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పకుండా పాటించాలని, ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరు డబ్బు మద్యం, ఆభరణాలు ,ఎలక్ట్రానిక్ పరికరాలు, గ్రైండర్లు, ఇస్త్రీ పెట్టెలు, ఇతర పరికరాల పంపిణీ చేయకుండా గట్టి నిఘా పెట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన మేర మైక్రో అబ్జర్వర్లను కేటాయించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు.పెద్దపల్లి అమర్ నగర్ లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అక్కడ అవసరమైన టేబుల్స్, సిబ్బంది భోజనం, పబ్లిక్ అడ్రస్ సిస్టం, కుర్చీలు, టెంట్, త్రాగు నీరు ఇతర వసతులను రెవెన్యూ డివిజన్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం సంబంధించి బృందానికి పూర్తిస్థాయి ఎన్నికల సామాగ్రి అప్పగించాలని, ముందుగానే చెక్ లిస్ట్ తయారు చేసుకుని అవసరమైన ప్రతి ఒక్కటి అందిందో లేదో ఒకటికి రెండుసార్లు క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. శాసనమండలి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ రవాణాశాఖ అధికారికి సూచించారు.ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగనున్నందని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద దివ్యాంగులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు ఒకసారి అంటే 10 గంటలకు, 12 గంటలకు, 2 గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత 4 గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని అన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్ స్లిప్పులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, 3.55 గంటలకు 4 గంటలకు పోలింగ్ ముగుస్తుందని ప్రకటించాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్ లో తరలింపుకు పోలీస్ ఎస్కార్ట్ ఉండాలని తెలిపారు. ఎన్నికల విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా అటవీ అధికారి శివయ్య, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, రవాణా శాఖ అధికారి రంగారావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మరో 4 పొలింగ్ స్టేషన్ లు పెంచాలని వినతి: కమాన్పూర్

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లారపు అరుణ్

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంథని రఘు ఫిబ్రవరి 14 న్యూస్ :** కమాన్ పూర్ మండలంలోని గుండారం, కమాన్ పూర్ గ్రామాలలో ఓటర్లు అధికంగా ఉన్నందున కమాన్ పూర్ లో మరో 2 మరియు గుండారం లో మరో 2 పోలింగ్ స్టేషన్ ను పెంచాలని కమాన్ పూర్ బీజేపీ మండల ప్రధానకార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్ వినతి పత్రాన్ని అందించడం జరిగింది. పోలింగ్ స్టేషన్ పరిధిలో 700 కి పైగా ఓటర్లు ఉంటే ఓట్లు వేసే క్రమంలో సమయం ఎక్కువగా పడుతుంది. కావున మరో 4 పోలింగ్ స్టేషన్ లు పెంచితే ఓటర్లకు త్వరగా ఓటు వేసేందుకు అవకాశం కల్పించవచ్చు అని మల్లారపు అరుణ్ పేర్కొన్నారు.

# సహకార సంఘాల కాల పరిమితి 6 నెలలు పెంపు

## పిఎసిఎస్ చైర్మన్ గట్టు పల్లి నర్సిరెడ్డి

**క్రైమ్ మిర్రర్ నాంపల్లి:** తెలంగాణ రాష్ట్రంలోని సహకార సంఘాల పాలకవర్గం చైర్మన్, సభ్యుల కాల పరిమితి ముగియడంతో మరో 6 నెలల పాటు కాల పరిమితిని పెంచుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, రాష్ట్రంలోని మొత్తం 904 సహకార సంఘాలను, 9 డిసిసిబి చైర్మన్ పదవి కాలాన్ని కూడా పెంచినట్లు నాంపల్లి మండలం పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర మంత్రి వర్గానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# కార్మికుల హక్కులను హరిస్తున్న మోడీ సర్కార్..!



## ఈ నెల 23 న గోదావరిఖనిలో ఏఐఎఫ్ టీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ

## కమాన్ పూర్ లో కరపత్రాల ఆవిష్కరణ

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంతిని రఘు ఫిబ్రవరి 14: న్యూస్:** దేశంలో కార్మికులు పోరాడి సంపాదించుకున్న హక్కులను కేంద్రంలోని మోడీ సర్కార్ హరిస్తుందని ఏఐఎఫ్ టీయూ రాష్ట్ర నాయకులు మాతంగి రాయమల్లు, రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తూరి సదానందంలు ఆరోపించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో శుక్రవారం ఈ నెల 23న గోదావరిఖనిలో నిర్వహించే ఏఐఎఫ్ టీయూ రాష్ట్ర కౌన్సిల్ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పెరిగిపోతున్న కార్పోరేటీకరణ వల్ల కార్మికులను కార్మికులుగా గుర్తించలేని అస్థిత్వ సమస్య సృష్టించిందన్నారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్లుగా కుదించిందన్నారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ వ్యవస్థల వల్ల శ్రమ దోపిడి తీవ్రం చేసిందన్నారు. పర్మినెంట్ ఉద్యోగాలు, హక్కులురిటైర్మెంట్ బెనిఫిట్స్ లేని వేతన బానిస వ్యవస్థను తయారు చేసిందన్నారు. కులం, మతం పేర ప్రజల్లో గందరగోళం సృష్టిస్తూ మనిషికి మనిషికి మధ్య అంతరాలను పెంచుతుందన్నారు. ఖనిజ సంపదను అంబాని, ఆదానిలకుకట్టబెట్టడానికి కేంద్ర మంత్రి అమిత్అ ఆదీవాసీలపైకి పోలీసు బలగాలను, ప్రైవేట్ సైన్యాన్ని ఉసిగొల్పి నరమేదం సాగిస్తున్నారన్నారు. ప్రజల మౌళిక సమస్యలు పెరిగిపోతున్నాయన్నారు. అప్రజాస్వామిక పద్దతుల్లో కార్పోరేట్ సంస్థలకు రాష్ట్రంలోని భూములను కారుచౌకగా దారదత్తం చేస్తున్నారని ఆరోపించారు. నేడు దేశంలో రాష్ట్రంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నూతన ప్రజాస్వామిక విప్లవమే మార్గమన్నారు. గోదావరి ఖనిలో నిర్వహించే రాష్ట్ర కౌన్సిల్ సభను విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర సహయ కార్యదర్శి టి. రత్నకుమారి, హమాలీ కార్మికులు కొలిపాక శంకర్, సాయికుమార్, రాజయ్య, చంద్రయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ డిఆర్ఓ కి వినతి పత్రం అందజేత

## చౌటుప్పల్ ఎస్ ఆర్ ఓ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి

## జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు: ఊదరి శ్యామ్

**చౌటుప్పల్ ఫిబ్రవరి 14, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల్ ఎస్ఆర్ఓ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు ఊదరి శ్యామ్, నల్గొండ డిఆర్ఓ కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తన మామ సుక్క రాములు సంస్థాన్ నారాయణపురం ఇ. నం. 2-224, గల ఇంటిని, తన పేరున కాకుండా వావిళ్లపల్లి గ్రామానికి చెందిన దోతీ శంకరయ్య ఇంటిని వారి కుమారుల పేరిట గిఫ్ట్ డీడ్ నం. 1791/24, తేది: 07-03-2024 న వారి కుమారులకు మార్చి మ్యుటేషన్ చేసే క్రమంలో తన మామ ఇంటిని మార్చారని తెలిపారు. ఇంటి విషయం తమకు తెలిసిన మరుక్షణం అడగడానికి వెళ్లిన తనను చౌటుప్పల్ ఎస్ఆర్ఓ దురుసుగా ప్రవర్తించారని, గతంలో పని చేసిన వారిని వెళ్లి అడగాలి అని నిర్లక్ష్యపు సమాధానం చెపుతున్నారని అన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై విధులు నిర్వహించాల్సిన సబ్ రిజిస్ట్రార్ చాలా కోపంగా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని, అతని పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని, తన మామ ఇంటిని మళ్ళీ తన మామ పేరు మీద కి చేయాలని కోరారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

# జలవిహార్ లో విజయ తెలంగాణ పుస్తకావిష్కరణ

## ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

## విజయతెలంగాణ పుస్తకానికి ఓ ప్రత్యేకత ఉంది: దేవేందర్ గౌడ్




**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ జలవిహార్ నెక్లెస్ రోడ్ లో దేవేందర్ గౌడ్ రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించడం గౌరవంగా భావిస్తున్నాను అన్నారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'విజయ తెలంగాణ' పుస్తకావిష్కరణలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తూళ్ల దేవేందర్ గౌడ్ రచించిన 'విజయ తెలంగాణ'పుస్తకాన్ని ఎనుముల రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రెడ్డి,రాజ్య సభ్యులు లక్ష్మణ్, ప్రభుత్వసలహాదారు కే. కేశవరావు పాల్గొన్నారు. ముందుగా విజయ తెలంగాణ పుస్తకాన్ని ఎడిట్ చేసి సలహాలు సూచనలు చేసిన విక్రమ్ పోలకు సిఎం రేవంత్ రెడ్డి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'దేవేందర్ గౌడ్ ని నేను వ్యక్తిగతంగా ఎక్కువగా అభిమానిస్తుంటాను. వారు రచించిన పుస్తక ఆవిష్కరణకు నేను ఇలా రావడం,నాతో పాటు దత్తాత్రేయ, లక్ష్మణ్ గారు, పొన్నం ప్రభాకర్ హన్మంతరావు,మధు యాష్కీ,పాల్గొనడం ఆనందంగా ఉంది. ఇదేమీ దేవేందర్ స్వీయ చరిత్ర కాదు. ఇది తెలంగాణ చరిత్ర. ప్రజలు అనుభవించిన కష్టాలను ప్రతిబింబించేలా రాశారు.తెలంగాణ కోసం అమరులైన వారి గొప్పదనాన్ని,వారి పోరాట స్ఫూర్తిని వారికి వారు లిఖించుకోలేరు. మేం ప్రభుత్వంలోకి వచ్చాక పోరాటాలు, ఉద్యమాలు చేసిన వారి గురించి ప్రత్యేకంగా చెప్పాలని అనుకున్నాను. తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న దేవేందర్ గౌడ్ రాయడం అభినందనీయం. నాయకుడితో పాటుగా సరి సమానంగా దేవేందర్ గౌడ్ స్థాయి ఉండేది.వ్యక్తిగా నష్టం ఏర్పడినా పర్లేదు అని తెలంగాణ కోసం పోరాడారు. ఆయన ఎన్నో త్యాగాలు చేశారు. ఉద్యమంలో ముందుండి అందరినీ నడిపించారు.ఆయన ప్రభుత్వాల మీద చేసిన ఒత్తిడి వల్లే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ వచ్చింది. తెలంగాణను టీజీ రూపంలో రాయాలని ఆయనే చెప్పారు.కానీ దాన్ని టీఎస్‌గా మార్చారు.మేం అధికారంలోకి వచ్చిన తరువాత టీజీగా మార్చాం.మాకు కేంద్రం కూడా సహకరించింది. ప్రజలు కోరుకున్న విధంగా టీజీ వచ్చింది. పెద్దలు దేవేందర్ సూచించిన టీజీని.. ప్రజలు గోడలపై కాకుండా గుండెల్లో పెట్టుకున్నారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని పదేళ్లుగా రాష్ట్ర గీతంగా మార్చలేదు. ప్రజల్లోంచి వచ్చిన ఆ గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా మార్చాం. ఇవన్నీ చరిత్రలో నిక్షిప్తం కావాలి.వీటన్నింటినీ క్రోడీకరించాలి. ఏ తప్పు లేకుండా అసెంబ్లీలో మాట్లాడాలి అని దేవేందర్ గౌడ్ గంటల కొద్దీ లైబ్రరీలో ప్రిపేర్ అయ్యేవారు. దేవేందర్ గౌడ్ అనుభవానికి వెలకట్టలేం. ఆయన్నుంచి నేను ఎంతో నేర్చుకుంటూ ఉంటాను.తెలియని విషయాలన్నీ తెలుసుకుంటూ ఉంటాను.ఆయన ఇలాంటి ఓ గొప్ప పుస్తకాన్ని రాయడం ఆనందంగా ఉంది. ఆయన ప్రస్తుతం క్రియాశీలక రాజకీయాల్లోకి లేకపోవడం దురదృష్టకరం. ఒకప్పుడు రాజకీయాలు టెస్ట్ మ్యాచుల్లా ఉండేవి.ఇప్పుడు టీ20ల్లా ఉంటున్నాయి అని దేవేందర్ గౌడ్ తో అంటుంటాను. ఇలా విమర్శలు చేసుకుంటూ ఇలాంటి ఆటలు ఆడాలని నాకు లేదు. కానీ ఇప్పుడు ఇలా ఉండకపోతే కుదరడం లేదు.పోటీలో నిలబడి, గెలవాలని అనుకుంటున్నా కాబట్టి ఇవన్నీ తప్పడం లేదు. నేను మొదటి సారి ఎమ్మెల్యే అయినప్పుడే అసెంబ్లీలో బడ్జెట్ మీద చర్చలు పెట్టాను.కానీ రాను రాను ఇప్పుడు ఉన్నట్టుగా మారింది. దీనికి ఫుల్ స్టాప్ పడాలి. విలువలతో కూడుకున్న రాజకీయ నాయకులు, ప్రజా సమస్యల మీద పోరాడే నాయకులు ముందుకు రావాలి. దేవేందర్ గౌడ్ అన్న రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉంది. గౌరవంగా భావిస్తున్నాను. ఇది నాకు దొరికిన అదృష్టం' అని అన్నారు.తూళ్ల దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ప్రజలకు ఏదీ ఉచితంగా రాలేదు. పోరాడి సాధించుకున్నారు. అందుకే ఈ పుస్తకానికి విజయ తెలంగాణ అని పెట్టాను.పోరాటలకు నిలువైన గడ్డ. ఆజాంజాహీలు కేవలం 200 ఏళ్లే పరిపాలించారు.కానీ రెండో శతాబ్దంలోనే శాతావాహనులు కోటి లింగాల కేంద్రంగా దక్షిణాదిని పరిపాలించారు.విష్ణు కుండినులు కీసరగుట్టని కేంద్రంగా చేసుకుని 300 ఏళ్లు పరిపాలించారు. కాకతీయులు అద్భుతంగా పరిపాలించారు. కూతుబ్ షాహీలు, నైజాంలు కొంత కాలమే పరిపాలించారు. గోదావరి, కృష్ణా నదుల మధ్య ఉన్న ప్రాంతం. సముద్రమట్టానికి ఎత్తులో ఉన్న ప్రదేశం. ఇలా మన ప్రాంతానికి ఎంతో గొప్ప చరిత్ర ఉంది.ఇక్కడి భాషా, సంస్కృతి మీద ఎంత దాడి జరిగిందో అందరికీ తెలిసిందే.పన్నులు, శిస్తులు అంటూ నైజాంలు పట్టి పీడించాయి. అందుకే సుద్దాల బండెనక బండి కట్టి అని పాట రాశారు. రైతాంగం చేసిన సాయుధ పోరాటం ప్రత్యేక చరిత్ర. భవిష్యత్ తరాలకు మన చరిత్ర తెలియాలని ఈ పుస్తకం రాశాను.ఈ పుస్తకం వల్ల టూరిజం కూడా పెరుగుతుంది' అని అన్నారు.రాజ్య సభ్యులు డా. కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. 'తెలంగాణ పిన్నమ్మగా పిలవబడే సుష్మా స్వరాజ్ జన్మదినం నేడు.తెలంగాణ విజయ సాధనలో ఆమె కృషి మరవలేనిది.తెలంగాణ బిడ్డలెవ్వరూ బలిదానం చేసుకోకూడదని ఆమె భావించారు.దేవేందర్ గౌడ్ తనకున్న అనుభవంతో ఈ పుస్తకాన్ని రాశారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ సమాజం పోరాడింది.బండెనక బండి కట్టి పాటను వెంటే ఆనాటి ప్రజల బాధలు అర్థం అవుతాయి.రజాకార్ల అత్యాచారాలు, దమనకాండ అర్థం అవుతుంది.చాకలి ఐలమ్మ మొదలుకొని దొడ్డి కొమురయ్య, కొమురం భీం, షయబుల్లా ఖాన్ వంటి వారంతా తిరుగుబాటు చేశారు. పోరాడి, కొట్లాడి ఈ తెలంగాణను సాధించుకున్నాం.ఈ ప్రభుత్వం తెలంగాణ చరిత్రకారుల గురించి పాఠ్యాంశాల్లో జోడించాలి.ఈనాటి తరానికి తెలంగాణ పోరాట యోధుల గురించి తెలియాలి. ఎంత పేదరికంలో ఉన్నా ఆత్మగౌరవాన్ని చంపుకోని తత్త్వం తెలంగాణది.ఎంసెట్‌లో రిజర్వేషన్ల గురించి నేను లేవనెత్తిన అంశం కోసం దేవేందర్ గౌడ్ పోరాడారు.అలాంటి దేవేందర్ గౌడ్ రాసిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి హాజరు అవ్వడం ఆనందంగా ఉంది'అని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవేందర్ గౌడ్ కుటుంబ సభ్యులు ప్రజా ప్రతినిధులు సన్నిహితులు పాల్గొన్నారు.







# జై జవాన్ మేరా భారత్ మహాన్

## సేవా పౌండేషన్ శంకర్ పల్లి

భారత సరిహద్దుల్లో తమ ప్రాణాలను లెక్కచేయకుండా దేశ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న ఇండియన్ ఆర్మీ జవాన్లపట్ల ప్రతి భారతీయుడు గౌరవం ఇచ్చే విధంగా నడుచుకోవాలని శంకర్పల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ పేర్కొన్నారు శుక్రవారం నాడు పుల్వామా దాడికి నిరసనగా ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు పోగొట్టుకున్న భారత జవాన్లకు శంకర్పల్లి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మనమందరము సురక్షితముగా ఉన్నామంటే కేవలము ఆర్మీ జవాన్ల ధైర్య సాహసాలని ఆయన కొనియాడారు నేటితరం యువత ఆపత్కాలంలో సైనికుల మాదిరిగ మన ప్రాంతాలలో దౌర్జన్యం చేస్తున్న వారిని అరికట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మన హిందూ ధర్మాన్ని అడ్డుకోవాలని ఎవరైనా ప్రయత్నిస్తే ధర్మాన్ని కాపాడడానికి ప్రతి పౌరుడు జవాన్ల అవతారం ఎత్తాలని ఆయన పిలుపునిచ్చారు .విదేశీ సంస్కృతి అయిన వాలెంటెన్స్ డే ని జరుపుకోకుండా ఆర్మీ కార్యక్రమాలను చేసి నేటి యువతలు అవగాహన కల్పించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వివేంద్ర చారి మరియు సభ్యులు రవీందర్ మురళీకృష్ణ అంజన్న ఎం నాగమణి వెంకట్ తదితరులు పాల్గొన్నారు అనంతరం ప్రాణాలు పోగొట్టుకున్న సైనికుల ఆత్మ శాంతి కోసం మౌనం పాటించారు.

# సహకార సంఘాల పాలకవర్గం పదవీకాలం పొడిగింపు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గ గడువును పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 904 సహకార సంఘాల కాలపరిమితి, 9 డీసీసీబీ ఛైర్మన్ల పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పాలకవర్గ పదవీకాలానికి ఆరు నెలల ముందే ఎన్నికల పక్రియ మొదలవుతుంది. ఫిబ్రవరి 15 నాటికే గడువు ముగుస్తున్నా ఇంత వరకు రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ నుంచి ఎలాంటి ప్రకటన విడుదల కాలేదు. ఈ నేపథ్యంలో సహకార సంఘాల పాలకవర్గ గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో ప్రమాదం

## ఆరుగురికి గాయాలు..హైదరాబాద్ ఆస్పత్రికి తరలింపు

**నల్లగొండ,(క్రైమ్ మిర్రర్):** జిల్లాలోని దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో ప్రమాదం జరిగింది. రోజువారి విధుల్లో భాగంగా శుక్రవారం ప్లాంట్‌లో బూడిద యంత్రాన్ని క్లీన్ చేస్తుండగా వేడి బూడిద కార్మికులపై పడింది. ఈ ప్రమాదంలో ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అప్రమత్తమైన తోటి కార్మికులు గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం గాయపడ్డ కార్మికులను హైదరాబాద్‌కు తరలించారు. వేడి బూడిద మీద పడటంతో కార్మికులు చేసిన ఆర్తనాదాలతో ఎ÷-లాంట్ దద్దరిల్లింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రమాదంలో గాయపడ్డ కార్మికులు ఎవరు..? అసలు ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై ఎ÷-లాంట్ అధికారులు ఆరా తీస్తున్నారు.

# ఉత్తమ ముఖ్యమంత్రుల జాబితాలో బాబు

## అభినందనలు తెలిపిన మంత్రి పార్థసారథి

**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** దేశంలోని ఉత్తమ ముఖ్యమంత్రుల జాబితాలో నాలుగో స్థానంలో నిలిచిన ఏపీ సీఎం చంద్రబాబుకు.. గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అభినందనలు తెలిపారు. ఇండియాటుడే సర్వేలో చంద్రబాబు నాలుగో స్థానంలో నిలవడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే ఐదో స్థానం నుంచి నాలుగో స్థానానికి చేరుకోవడం సంక్షేమం కోసం ఆయన పడుతున్న శ్రమ, పట్టుదలతో పనిచేస్తున్న తీరుకు నిదర్శనమన్నారు. కొద్ది నెలల్లోనే రూ.6.5 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించడం ప్రజలకు, పెట్టుబడి దారులకు ఆయన మీద ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఐదేళ్లపాటు అన్ని రంగాల్లో విధ్వంసాన్ని చవిచూసిన రాష్టాన్ని మళ్లీ ప్రగతి పట్టా లెక్కించేందుకు ముఖ్యమంత్రి నిరంతరం శ్రమించడం అందరికీ మార్గదర్శకమని తెలిపారు. ప్రజలకు వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయటానికి, యువతకు ఉద్యోగ..

# కులగణన పేరుతో కాంగ్రెస్ కుటిల రాజకీయాలు

## కెసిఆర్‌ను బహిష్కరించాలన్న వ్యాఖ్యలు దుర్మార్గం

## రేవంత్ నిష్క్రమణకు సమయం దగ్గర పడిందన్న హరీష్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కులగణన పేరుతో కాంగ్రెస్ నేతలు కుటిల రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కులగణన సర్వేలో పాల్గొనని వారిని సమాజం నుంచి బహిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను హరీశ్‌రావు తిప్పి కొట్టారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా విమర్శలు సంధించారు. 'కేసీఆర్‌కు సమాజంలో జీవించే హక్కు లేదని రేవంత్ అంటున్నారు. తెలంగాణను ఆవిష్కరించిన కేసీఆర్‌ను బహిష్కరిస్తారా? సమాజంలో జీవించే హక్కు ఎవరికి లేదో ప్రజలను అడుగుదామా? కొడంగల్ లేదా కొండారెడ్డిపల్లిలో అడుగుదామా? రాహుల్ గాంధీ మీద కోపాన్ని కేసీఆర్ మీద చూపిస్తే ఎట్లా? తెలంగాణ గతిని మార్చిన కేసీఆర్ స్థానం ప్రజల గుండెల్లో పదిలం. రేవంత్ ఇలాగే మాట్లాడితే సమాజంలో ఉండటానికి అర్హుడు కాదు. మా బహిష్కరణ కాదు.. రేవంత్ నిష్క్రమణకు సమయం వస్తోంది. బహిష్కరించాల్సి వస్తే ప్రజలను మోసం చేసిన సీఎంను చేయాలి. ముఖ్యమంత్రిగా ఎవ్వరూ గుర్తించడం లేదని ఉనికి చాటుకోవడానికి కేసీఆర్‌పై ప్రేలాపనలా? కేసీఆర్‌ను తిడితే ఒక్క రోజు హెడ్ లైన్స్‌లో ఉంటావేమో.. కానీ తెలంగాణ చరిత్ర గతిని మార్చిన కేసీఆర్ స్థానమే ప్రజల హృదయాల్లో పదిలం' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.



## విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధిపైనే దృష్టి

**ప్రైవేటీకరణ ఆలోచన కేంద్రానికి లేదు**

**మరోమారు స్పష్టం చేసిన కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ**

**ఒంగోలు,(క్రైమ్ మిర్రర్):** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్రానికి లేదని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ మరోమారు స్పష్టం చేశారు. దీనిని పునరుద్ధరించేందుకే నిధులు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలో పర్యటించిన సందర్భంగా మాట్లాడుతూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ కొన్ని కారణాల వల్ల నష్టాల్లో ఉందన్నారు. దేశంలో అత్యున్నతమైనది విశాఖ స్టీల్ ప్లాంట్ అని ఆయన అభివర్ణించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణపై ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని విశాఖ స్టీల్ ప్లాంట్‌కి రూ.11,400 కోట్లు ఆర్థిక ప్యాకేజీని కేంద్రం కేటాయించిందని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితోనే ప్రత్యేక ప్యాకేజీ వచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో విశాఖ స్టీల్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని చెప్పారు. స్టీల్ ప్లాంట్‌ని నష్టాల్లో నుంచి లాభాల్లోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వివరించారు. మరోవైపు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి ఇటీవల విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో పర్యటించారు. ఆ క్రమంలో సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సంస్థ ప్రైవేటీ కరణ జరగదని ఆయన ఈ సందర్భంగా సిబ్బందికి భరోసా ఇచ్చారు. కేంద్ర మంత్రి హెచ్ డి కుమారస్వామి విశాఖపట్నం పర్యటనలో ఆయన వెంట శ్రీనివాస వర్మ ఉన్నారు. అలాగే ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం భారీగా నిధులు సైతం కేటాయిస్తుందన్న సంగతి తెలిసిందే. గత వైకాపా ప్రభుత్వం సంస్థ ప్రైవేటీకరణను అడ్డుకోలేకపోయింది. అంతేకాకుండా.. కేంద్రంతో ఈ అంశంపై వైసీపీ ఎంపీలు సైతం కనీసం ఎప్పుడు చర్చించలేదు. ఇటువంటి పరిస్థితుల్లో స్టీల్ ఉద్యోగులు ఆందోళనలకు దిగారు. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరాక కూటమిలో

## పెళ్లిళ్లపై బంగారం ధరల ప్రభావం

**రోజురోజుకూ పెరుగుదలతో ఆందోళన**

**ధరలను అందుకోలేక పోతున్న సామాన్యులు**

**విజయవాడ, (క్రైమ్ మిర్రర్):** అసలే మాఘమాసం కావడంతో తెలుగు రాష్ట్రాల్లో మార్చి 26 దాకా లక్షలాది పెళ్లిళ్లు జరగనున్నాయి. దీంతో పెరిగిన బంగారం రేట్లను చూసి ఆడపిల్లల తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు. క్రమంగా బంగారం ధరలు పెరుగుతూ హడలెత్తిస్తున్నాయి. పుస్తెలు చేయించడాని కే మూర్చ వచ్చేంతగా ధరలు పెరుగుతున్నాయి. 22 క్యారెట్ల బంగారం ధర దాదాపు 80వేలకు చేరువలో ఉంది. వెండి ధర కిలోపై రూ.వెయ్యి పెరిగి రూ. లక్షా7వేలుగా నమోదైంది. ఎన్నడూ లేని విధంగా రూ.86 వేలు దాటిన బంగారం ధరలను చూసి అందరూ షాక్ కు గురవుతున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో జనవరి 1న 24 క్యారెట్ల బంగారం రూ.78వేలు, 22 క్యారెట్ల బంగారం రూ.71,500 పలికింది. నెల వ్యవధిలోనే బంగారం ధర రూ.8వేలకు పైగా పెరగడం గమనార్హం. అమెరికాలో ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక యూఎస్ డాలర్ బలపడ్తున్నది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియాలో తమ పెట్టుబడులను ఉపసంహరిం చుకుంటుండడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల బాటలో పయనిస్తున్నాయి. ఫలితంగా దేశీయ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెడ్తుండడం వల్లే గోల్డ్ రేట్లు పెరుగుతున్నాయని నిపుణులు చెప్తున్నారు. ముమ్ముందు 10 గ్రాముల బంగారం ధర రూ.లక్ష దాటడం ఖాయమని అంచనా వేస్తున్నారు. పెళ్లిళ్ల సమయంలో బంగారం రేట్లు అనూహ్యంగా పెరగడంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. నిజానికి జనవరి 30న మాఘమాసం ప్రారంభమైంది. ఫిబ్రవరి 2 నుంచి మార్చి 26 వరకు మంచి ముహూర్తాలు ఉన్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది పెళ్లిళ్లు, గృహప్రవేశాలు జరగనున్నాయి. తెలుగిండ్లలో బంగారం లేకుండా పెళ్లిళ్లు జరగవంటే అతిశయోక్తి కాదు. ఆయా కుటుంబాలు తాహతును బట్టి పెళ్లి

కూతుర్లకు, ఆడపడుచులకు తులాల కొద్దీ బంగారు ఆభరణాలు కొనడం ఆనవాయితీ. కానీ పెరిగిన బంగారం ధరలతో వధువుల తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు. అలాగే పట్టుచీరలు, ఆహార పదార్థాలతో పాటు అన్ని వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.

## వంటమనిషితో అసభ్య ప్రవర్తన

**స్తంభానికి కట్టేసి చితకబాదిన గ్రామస్థులు**

**ఒంగోలు, (క్రైమ్ మిర్రర్):** వంట మనిషితో అసభ్యంగా ప్రవర్తించి, ఆమెపై చెప్పుతో దాడి చేసిన ఓ ఉపాధ్యాయుడికి శాస్తి చెప్పారు. అదే గ్రామానికి చెందిన కొందరు పట్టుకుని దేహశుద్ధి చేశారు. విద్యుత్ స్తంభానికి కట్టేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పడమర నాయుడుపాలెం పంచాయతీలోని వీవై కాలనీలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేముల వెంకట రవికుమార్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు

నిర్వహిస్తున్నాడు. అదే పాఠశాలలో వంట మనిషిగా పనిచేస్తున్న మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా చెప్పుతో కొట్టాడు. విషయం తెలుసుకున్న ఆ గ్రామ పెద్దలు ఉపాధ్యాయుడిని నిలదీయగా.. 'మీరేంటి నాకు చెప్పేది..' అంటూ వారిపై ఎదురుదాడికి దిగాడు. రవికుమార్ ఎంతకూ వినకపోవడంతో స్థానికులు విద్యుత్ స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఉపాధ్యాయుడిని పీఎస్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి నాయక్ పాఠశాలకు వెళ్లి ఘటనపై ఆరా తీశారు. ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు.

## ఎవరిపైనా ప్రభుత్వానికి కక్షసాధింపు లేదు

**మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి**



**ఒంగోలు, (క్రైమ్ మిర్రర్):** కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టులు, కక్ష సాధింపులకు పాల్పడటం లేదని మంత్రి బాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. ఒంగోలు కలెక్టరేట్ ఎదుట మాజీ సీఎం దామోదరం సంజీవయ్య జయంతి వేడుకల్లో మంత్రి బాలవీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ... విచారణలో నిజమని నిర్ధారణ అయితేనే అరెస్టులు చేస్తున్నామని తెలిపారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా వైసీపీ నేత వల్లభనేని వంశీ దుశ్చర్యల గురించి మాట్లాడామని చెప్పుకొచ్చారు. పార్టీ కార్యాలయాలను కూడా వంశీ, వైసీపీ నేతలు తగులబెట్టారని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన వ్యక్తిని కూడా కిడ్నాప్ చేసి తప్పుడు వాంగ్మూలాలు ఇప్పించారని మండిపడ్డారు. హామీలు ఇచ్చిన మేరకు ఏపీలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా నాయకుల పరిస్థితి మారలేదని అన్నారు. రేపు కందుకూరులో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని మంత్రి బాలవీరాంజనేయస్వామి తెలిపారు.

## వంశీ చరిత్ర మొత్తం అరాచకమే

**మాజీమంత్రి జవహర్ విమర్శలు**

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** వైసీపీ నేత వల్లభనేని వంశీ చరిత్ర మొత్తం అరాచకమయమని మాజీమంత్రి జవహర్ ఆరోపించారు. గన్నవరం పార్టీ కార్యాలయం దాడి ఘటనలో 71వ నిందితుడిగా ఉన్న వంశీ తానంతట తానే వచ్చి కిడ్నాప్ కేసులో ఏ1గా ఇరుక్కున్నారని అన్నారు. కేవలం తాడేపల్లి ప్యాలెస్ పెద్ద సైకో జగన్‌ను సంతృప్తి పరిచేందుకు ఇష్టానుసారం విధ్వంసం సృష్టించారని అన్నారు. కేసు నుంచి తప్పించుకునేందుకు ఎస్సీ యువకుడు సత్యవర్ధన్‌ను బలిపశువును చేద్దామని చూసి అడ్డంగా దొరికాడని అన్నారు.

# సుంకాలపై వెనక్కి తగ్గేది లేదు

**మీ చర్యలకు..మా ప్రతి చర్యలు ఉంటాయి**

**మీరు తగ్గిస్తే..ఆ మేరకు మేమూ తగ్గుతాం**

**ప్రధాని మోడీతో భేటీలో తేల్చేసిన ట్రంప్**



**వాషింగ్టన్, (క్రైమ్ మిర్రర్):** సుంకాల విషయంలో వెనక్కి తగ్గేది లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తేల్చి చెప్పారు. ఇది దేశ హితం కోసం తీసుకున్న నిర్ణయమని అన్నారు. భారత్ ఎంత మిత్ర దేశమైనా.. పరస్పర పన్నుల విషయంలో తగ్గేదేలే అని సున్నితంగా తేల్చి చెప్పారు. ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో భాగంగా శ్వేతసౌధంలో ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఇరువురు నేతలు సంయుక్త విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా రెసిప్రోకల్ టారిఫ్‌ల గురించి వచ్చిన ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. భారత్ సహా ఇతర దేశాలపై విధిస్తున్న పన్నులను సమర్థించుకొన్నారు. 'ప్రస్తుతం మేము రెసిప్రోకల్ నేషన్ అంటే ఎదుటి దేశం ఎలా స్పందిస్తే.. అలానే ప్రతిస్పందించే దేశం..అన అన్నారు. భారత్ లేదా మరే దేశమైనా సరే.. మాపై తక్కువ పన్నులు విధిస్తే.. మేము కూడా అలానే టారిఫ్‌లు వేస్తాము. భారత్ మాపై ఎంత శాతం పన్ను విధిస్తే.. మేమూ అంతే ఛార్జి చేస్తాము. వారి సుంకాలు ఎంత ఎక్కువన్నది ఇక మా సమస్య కాదు. నా తొలివిడత పాలనలో అధిక టారిఫ్‌లపై చర్చించాము. కానీ, ఎలాంటి రాయితీలు పొందలేకపోయాం. అందుకే మేము తేలికైన మార్గాన్ని ఎంచుకొన్నాం. వారెంత విధిస్తే.. మేము అంతే ఛార్జి చేస్తాం. అమెరికా ప్రజల కోసం ఇదే సరైన చర్య అని అన్నారు. మాకు ఐరోపా అత్యంత సమస్యాత్మకం. ఎవరూ కనీవినీ ఎరుగని స్థాయిలో మాపై పన్నులు విధిస్తున్నారు. వారు చాలా విషయాల్లో అడ్వాంటేజ్ తీసుకొంటున్నారు. ఆ చర్యలతో మేము ఏమాత్రం సంతృప్తిగా లేము. ఇక చైనా విషయం మరింత భయంకరం. నేను అధికారంలోకి రాక ముందు కనీసం 10శాతం కూడా పన్ను విధించేవారు కాదు. నేను తొలిసారి పగ్గాలు చేపట్టినప్పుడు వారి నుంచి వందల బిలియన్ డాలర్లు పన్నుల రూపంలో వసూలు చేశాం. మేము సరిగ్గా ఎలా చేయాలో అలానే చేశాము' అని ట్రంప్ వివరించారు. మోదీ-ట్రంప్ పలు అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. 2030 నాటికి ఇరు దేశాల వాణిజ్యం 500 బిలియన్ డాలర్ల దాటించే లక్ష్యంతో మిషన్-500ను ప్రకటించారు. ఇక మోదీ పర్యటన రోజే పరస్పర టారిఫ్‌ల విషయాన్ని ట్రంప్ ముందుగానే తెరపైకి తెచ్చి బలమైన సంకేతాలు పంపారు. 'మూడు అద్భుతమైన వారాలు. ఇప్పటివరకు అత్యుత్తమైనవి కావచ్చు. కానీ, 'నేడు మాత్రం అత్యంత ముఖ్యమైంది. రెసిప్రోకల్ టారిఫ్స్' అంటూ నర్మగర్భ వ్యాఖ్యలను పోస్టు చేశారు. మోదీతో భేటీకి కొద్ది గంటల ముందే.. అన్ని దేశాలపై పరస్పర సుంకాలను అమలు చేస్తూ.. ఫైల్‌పై సంతకం చేశారు.

## చేసిన తప్పులకు శిక్ష అనుభవిచాల్సిందే

**వైసీపీ మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్ట్‌పై మంత్రుల వ్యాఖ్య**



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** చట్టం తనపని తాను చేసుకుపోతుందంటూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్ట్‌పై మంత్రి సవిత,హోంమంత్రి అనితలు స్పందించారు. ఎవరు చేసిన తప్పులకు వారు శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. టీడీపీ పార్టీ ఆఫీసుపై దాడి చేయడం, కేసుపెట్టిన వారిని బెదిరించడం వంటి చర్యలు దారుణం అని మండిపడ్డారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో నందమూరి తారక రామారావు కూతురు, అప్పటి మాజీ ముఖ్యమంత్రి భార్యను ఘోరంగా అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ట్రస్టు ద్వారా ఎంతో మందికి విద్యాదానం చేస్తూ, ఉపాధి చూపుతూ, వైద్యం అందిస్తున్న భవనమ్మను నానా మాటలు అన్నారని ఫైర్ అయ్యారు. ఎక్కడయినా కరవు వస్తే చాలు ముందుండి ఆదుకునే భవనమ్మను అసెంబ్లీ సాక్షిగా అసభ్యకరంగా మాట్లాడారని, రాజకీయ భవిష్యత్తు ఇచ్చారనే కనీస కృతజ్ఞత లేకుండా, అలాంటి వారి కుటుంభంలోని మహిళలను వంశీ ఎంతో అవమానించారని, టీవీ చూస్తుంటే వారి అరాచకాలు ఇప్పుడు ఒక్కోక్కటిగా బయటకు వస్తున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విషయాలు కూడా బయటపడతాయన్నారు. అసెంబ్లీలో నాటి సీఎం పైసాచిక ఆనందం పోందారని, మహిళలను అవమానించిన రాజ్యాలు కూలిపోయాయని.. దీనికి మన పురాణాలే సాక్ష్యం అని చెప్పుకొచ్చారు. చెల్లిని, తల్లిని ఎన్నికల్లో వాడుకోని వదిలేసాడు, బాబాయికి గొడ్డలి వేటు వేశారని కామెంట్స్ చేశారు. అమరావతి మహిళలకు సైతం నాడు అన్యాయం చేశారన్నారు. వంశీ అరెస్ట్ విషయంలో కర్మ సిద్ధాంతం కనిపిస్తోందన్నారు హోం మంత్రి వంగలపూడి అనిత. వంశీ అరెస్ట్ అక్రమం అంటూ వైసీపీ నేతలు ఆందోళన చేస్తున్నారని, అయితే వంశీ అరెస్ట్ సక్రమమేని కామెంట్స్ చేశారు.


## టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం

**ప్రతిష్టాత్మక నైట్‌హుడ్ పురస్కారం ప్రకటించిన బ్రిటిష్**

**ముంబై,(క్రైమ్ మిర్రర్):** టాటా గ్రూప్ సంస్థల చైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం దక్కింది. బ్రిటీష్ ప్రభుత్వం ఆయనకు ప్రతిష్టాత్మక నైట్‌హుడ్ పురస్కారాన్ని ప్రకటించింది.బ్రిటన్, భారత్ మధ్య వ్యాపార సంబంధాల కోసం ఆయన చేసిన కృషిని గుర్తించాలని బ్రిటీష్ ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఆయనకు 'మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్' అవార్డును ప్రదానం చేయనుంది. ఈ మేరకు బ్రిటిష్ ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నట్టు చంద్రశేఖర్ పేర్కొన్నారు. టెక్నాలజీ, హాస్పిటాలిటీ, ఉక్కు, రసాయనాలు, ఆటోమోటివ్ రంగాల్లో యూకేతో పటిష్టమైన, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగించడం టాటా గ్రూప్‌నకు గర్వకారణం. జాగ్వార్ ల్యాండ్ రోవర్, టెట్లీ లాంటి మా ఐకానిక్ బ్రిటీష్ బ్రాండ్లు మాకెంతో గర్వకారణమైనవి. యూకేలోని మా సంస్థల్లో 70, 000 మందికి పైగా ఉద్యోగులు ఉన్నార'ని చంద్రశేఖరన్ ట్వీట్ చేశారు. లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, వార్విక్ విశ్వవిద్యాలయం, స్వాన్సీ విశ్వవిద్యాలయంతో సహా బ్రిటన్‌లో ఉన్న గొప్ప సంస్థలతో తాము విద్యా భాగస్వామ్యాలను ఆస్వాదిస్తున్నామన్నారు.

# బిసీ విద్యార్థుల డైట్ బకాయిలు చెల్లించండి

- **రెసిడెన్షియల్ కాలేజీలుగా రెండు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలు**
- **అప్‌గ్రేడ్‌సబ్ కమిటీ నివేదిక రాగానే బీసీ రక్షణ చట్టం**
- **అవసరమైన మేర మరిన్ని దోభీఘాట్ల నిర్మాణం**
- **బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు**



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** బీసీ విద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలతో స్పష్టమైన మార్పులు రావాలని, ప్రభుత్వం చేసే ఖర్చుకు జవాబుదారీతనం కనిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సచివాలయంలో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్ష చేశారు. రాష్ట్రంలోని 660 గవర్నమెంట్ హాస్టల్స్‌లో రూ.13.10 కోట్లతో చేపట్టిన మరమ్మతులు మరో ఆరు వారాల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు గత ప్రభుత్వం ట్రంక్ పె÷-టటెలు, ప్లేట్లు, గ్లాసులు, కిచెన్ ఐటెమ్స్ అందించ లేదని, రూ.18 కోట్లతో వాటి పంపిణీకి చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించగా, ఈ పక్రియ కూడా మార్చి మూడవ వారం నాటికి పూర్తవ్వాలన్నారు. బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్‌పెండింగ్ ట్యూటర్స్ హానరోరియంకు సంబంధించి 485 హాస్టళ్లలో 2024 మార్చి వరకు గత ప్రభుత్వం పెట్టిన రూ.2.02 కోట్ల బకాయిలు, ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉన్న రూ.2.33 కోట్ల బకాయిలు మొత్తం కలిపి రూ.4.35 కోట్లు చెల్లించాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా, వెంటనే చెల్లించేందుకు అనుమతి ఇచ్చారు. డైట్ ఛా÷-జ్గ÷స్‌కు సంబంధించి రూ.185.27 కోట్లు పెండింగులో ఉన్నాయని అధికారులు వివరించగా ప్రస్తుతం రూ.110.52 కోట్ల చెల్లింపునకు సీఎం అంగీకారం తెలిపారు. అదే విధంగా కాస్మోటిక్ బిల్లులు రూ.29 కోట్లు చెల్లించాలని ఆదేశించారు. అలాగే హాస్టళ్ల విద్యుత్ సరఫరాకు సంబంధించిన పెండింగ్ బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని సూచించారు. సత్యసాయి జిల్లాలోని నసనకోట, ఆత్మకూరు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలను రెసిడెన్షియల్ బీసీ గర్ల్స్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేశారు. కుప్పంలోనూ బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులుబీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేబినెట్లో కూడా ఆమోదం తెలిపామని, ఈ మేరకు అవసరమైతే న్యాయపోరాటం చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే ప్రతి కార్పొరేషన్‌కు దామాషా ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని, దీనిపై ఇప్పటికే విధివిధానాలు రూపొందించామని తెలిపారు. రజకులకు మేలు చేకూరేలా రాష్ట్రంలో 2014-19 మధ్య నిర్మించిన దోబీ ఘాట్ల మరమ్మతులు, అవసరమైన చోట కొత్తవి నిర్మించడంపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు.

# అందరి దృష్టిని ఆకర్షించిన ఐదుగురు భామలు వీరే..





నిలిచి గెలిచింది...

సిల్వర్ స్క్రీన్ మీద స్పీడు తగ్గించినా, డిజిటల్ ప్లాట్‌ఫాంలో సత్తా చాటుకుంది సమంత. ఇటీవల అమెజాన్ ప్రైమ్‌లో విడుదలైన స్పై యాక్షన్ వెబ్ సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ'తో మెరిసింది. ప్రపంచంలోనే అత్యధికమంది చూసిన వెబ్ సిరీస్‌గా సిటాడెల్ రికార్డు సాధించింది. ఈ సిరీస్ ఏకంగా 200 దేశాల్లో స్ట్రీమింగ్ అయితే, 150 దేశాల్లో ట్రెండింగ్‌లో నిలిచింది. ప్రమోషన్స్‌లో సామ్ తన మాజీ భర్తపై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు, విడాకుల సమయంలో ఎదుర్కొన్న ట్రోలింగ్ గురించి ధైర్యంగా మాట్లాడింది. అలాగే ఈ ఏడాది 'ఐఫా' అవార్డుల వేడుకలో సామ్‌ను ప్రతిష్ఠాత్మక 'వుమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు'తో సత్కరించారు.

ప్రభావశీ

జాతీయ ఉత్తమనటి అలియా భట్.. ప్రసిద్ధ 'టైమ్స్' మ్యాగజైన్ 2024లో 'ప్రపంచ అత్యంత ప్రభావవంతమైన 100 మంది వ్యక్తుల' జాబితాలో చోటు దక్కించుకుంది. వెండితెరపై నటనతో పాటు దాతృత్వ కార్యక్రమాలకు చేసిన కృషికిగాను అలియాకు ఈ గౌరవం దక్కింది. ప్రఖ్యాత ఫ్యాషన్ వేదిక 'మెట్ గాలా'లో ఫ్లోరల్ శారీలో ఎర్రతివాచీపై నడిచి సోషల్ మీడియాతో పాటు ప్రపంచదృష్టిని ఒక్కసారిగా తనవైపునకు తిప్పుకుంది. ఈ ప్రతిష్ఠాత్మక వేడుకలో భారతీయత ఉట్టిపడేలా చీర కట్టుతో కనువిందు చేసింది. ఈ చీరను రూపొందించడానికి 163 మంది చేయి తిరిగిన కళాకారులు, 1,965 గంటలపాటు పని చేయడం విశేషం. ఈ ఏడాది 'మెట్ గాలా' థీమ్ 'గార్డెన్ ఆఫ్ టైమ్'కు అనుగుణంగా అలియా తన చీర కొంగుపై ప్రత్యేకంగా పూలు, చెట్ల కొమ్మలను డిజైన్ చేయించింది.

'సామి'రంగా...


'పుష్ప', 'యానిమల్' సినిమాలతో గ్లోబల్ ఫేవరెట్‌గా మారింది రష్మిక మందన్న. ఈ ఏడాది 'ఫోర్బ్స్' మ్యాగజైన్ ప్రకటించిన 'ఫోర్బ్స్ ఇండియా 30 అండర్ 30' జాబితాలో స్థానం సంపాదించింది. అంతేకాదు... ఇన్‌స్టాగ్రామ్‌లో 40 మిలియన్ ఫాలోవర్స్ మైలురాయిని దాటిన మొదటి దక్షిణాది హీరోయిన్ కూడా ఆమే. ఈ ఏడాది టోక్యోలో



జరిగిన 'క్రంచీ రోల్ అనిమే' అవార్డుల వేడుకకు భారత్ తరపున హాజరైంది. ఈ గౌరవం దక్కిన ఏకైక నటి రష్మిక. ఇటలీలోని మిలాన్‌లో జరిగిన ఫ్యాషన్ వీక్‌లోనూ ర్యాంప్‌పై నడిచి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందీ నేషనల్ క్రష్. యానిమల్'తో ఓవర్‌నైట్ స్టార్ అయిపోయింది త్రిప్తి డిమ్రీ. ఈమె ఈ ఏడాది వరుసగా... 'బ్యాడ్‌న్యూజ్', 'భూల్ భులయ్యా', 'విక్కీ విద్యా కా వో వాలా వీడియో' సినిమాలతో ఆకట్టుకుంది. ముఖ్యంగా 'బ్యాడ్ న్యూజ్'లోని 'తౌబా తౌబా' మోస్ట్ ట్రెండింగ్ సాంగ్‌గా నిలిచింది. దీంతో 2024లో మోస్ట్ సెర్చింగ్ హీరోయిన్ అయ్యింది. 'ఐఎండీబీ' విడుదల చేసిన మోస్ట్ పాపులర్ నటీనటుల జాబితాలో టాప్ వన్‌లో నిలిచి సత్తా చాటింది త్రిప్తి. ఈ లిస్టులో రెండో స్థానంలో దీపికా పదుకొణె నిలవగా, నాలుగో స్థానంలో షారుక్ ఖాన్, ఎనిమిదో స్థానంలో సమంత, పదో స్థానంలో ప్రభాస్ ఉన్నారు.

## రైలులో డైరెక్టర్ పెళ్లికి వెళ్లిన బాలీవుడ్ భామ నోరా ఫతేహి

సామాన్యులకు రైలు ప్రయాణం సాధారణ విషయమే! సెలెబ్రిటీలు రైళ్లలో వెళ్తే మాత్రం.. అది సెన్సేషనే! తాజాగా, బాలీవుడ్ భామ నోరా ఫతేహి చేసిన రైలు ప్రయాణం.. ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. తన మిత్రుడు, క్రియేటివ్ డైరెక్టర్ అనూప్ సర్వే వివాహ వేడుకకు హాజరయ్యేందుకు రైల్‌లో ప్రయాణించింది నోరా. ఇందుకు సంబంధించి ముంబయిలోని దాదర్ రైల్వే స్టేషన్‌లో ఉన్న వీడియోను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసింది. రైల్‌లోనే రత్నగిరికి చేరుకున్న నోరా.. డైరెక్టర్ హల్దీ వేడుకలో పాల్గొన్నది. ఈ సందర్భంగా ఆమె చేసిన డ్యాన్స్ వీడియో కూడా నెట్టింట చెక్కర్లు కొడుతున్నది. డైరెక్టర్ అనూప్‌తో తనకు ఎనిమిదేళ్లుగా పరిచయం ఉన్నదనీ, 2017 నుంచి తన సినీ ప్రయాణంలో అనూప్ తోడుగా ఉన్నాడనీ రాసుకొచ్చింది. కెనడాలో పుట్టిపెరిగిన నోరా ఫతేహి.. నటనపై ఆసక్తితో భారత్‌కు వచ్చింది. ఎంతో కష్టపడి సినిమాల్లో అవకాశాలు దక్కించుకున్నది. బాహుబలిలో 'మనోహరి' పాట.. నోరా కెరీర్‌నే మలుపు తిప్పింది. ఆ తర్వాత 'సత్యమేవ జయతే' సినిమాలోని 'దిల్బర్ దిల్బర్' రీమిక్స్ పాటతో.. దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నది. ప్రస్తుతం ధ్రువ సర్జా హీరోగా నటిస్తున్న 'కేడీ- ద డెవిల్' చిత్రం ద్వారా కన్నడలో అరంగేట్రం చేస్తున్నది నోరా ఫతేహి.





## ఇక డ్యాన్స్ వార్!

హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ ఇద్దరూ మంచి డ్యాన్సర్లు.. వీళ్లు కాలు కదిపితే చాలు థియేటర్లో విజిల్స్ పడాల్సిందే. అలాంటిది ఏకంగా వీరిద్దరూ కలిసి నువ్వానేనా అనే రేంజ్‌లో డ్యాన్స్‌లో పోటీపడితే ఇక ఆ పోరు ఆద్యంతం రక్తికట్టాల్సిందే. అందుకు 'వార్-2' సినిమా వేదిక కాబోతున్నది. హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ కథానాయకులుగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'వార్-2' చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. ఆయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యష్‌రాజ్ ఫిల్మ్ నిర్మిస్తున్నది. హై ఇంటెన్సిటీ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమాలో పాటను తెరకెక్కించేందుకు చిత్రబృందం సన్నాహాలు చేసున్నది. ఇందులో హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ కలిసి డ్యాన్స్ చేస్తారట. ఇద్దరు బెస్ట్ డ్యాన్సర్ల మధ్య పోటీ ఎలా ఉంటుందో ఈ పాటను చూస్తే అర్థమవుతుందని బాలీవుడ్ ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. ఈ నెలలోనే ఈ పాటను తెరకెక్కించబోతున్నారు. ఈ ఏడాది ద్వితీయార్థంలో 'వార్-2' ప్రేక్షకుల ముందుకురానుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.